# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202


తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 11 సంచిక : 86 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | గురువారం 30 జులై 2026 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:11 Issue : 86 30-7-2026 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## నేడు ఆంధ్రప్రదేశ్‌కు వర్ష సూచన

**కోస్తా, రాయలసీమలో మోస్తరు వానల అంచనా**
**గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు**
**ఉరుముల సమయంలో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచన**



**అమరావతి, జులై 29 తెలుగురాష్ట్రం ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) వెల్లడించింది. కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లుల పడటంతో పాటు బలమైన దురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపిన వివరాల ప్రకారం , ప్రధానంగా పోలవరం, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో

- తరువాయి 2లో..



## మోదీ సభ ఏర్పాట్లు..

### పరిశీలించిన మంత్రుల బృందం

**విజయనగరం, జులై 29 తెలుగురాష్ట్రం ప్రతినిధి:** విజయనగరం జిల్లాలో త్వరలో జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభ ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. ఇందులో భాగంగా సభకు హాజరయ్యే వేలాది మంది ప్రజలకు భోజన వసతులు కల్పించేలా (ఫ్రావీ వీశీసఱ ఎఱఓఝఝుస్త్రుతీఝఎ ఎఱంఙ్ ఖీశీశీస ూాతీతీఝఅస్త్రవఎవత్ం) సమీక్షలో భాగంగా బుధవారం సాయంత్రం మంత్రుల బృందం చెల్లూరు హైవే జంక్షన్ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించింది.

**మంత్రుల బృందం క్షేత్రస్థాయి పరిశీలన**


ఈ తనిఖీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్ మరియు ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి పాల్గొన్నారు. వారితో పాటు ముఖ్య నాయకులు దామచర్ల సత్య, బీద రవిచంద్ర, కిలారు రాజేష్, కోటంరెడ్డి గిరిధర్ తదితరులు కలిసి హైవే జంక్షన్ సమీపంలోని స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సభకు వచ్చే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా భోజనాలు చేసేందుకు వీలుగా ఈ స్థలం అనుకూలంగా ఉంటుందా లేదా అనే అంశంపై అధికారులతో చర్చించారు. ఎఱఓఝఝుస్త్రుతీఝఎ చీవషం: 20 వేల మందికి భోజన వసతులు హైవే జంక్షన్ సమీపంలో ఉన్న విశాలమైన ఖాళీ స్థలంలో ఒకేసారి ఎక్కువ సంఖ్యలో ప్రజలు భోజనం చేయడానికి వీలుగా ఏర్పాట్లు చేసేందుకు ప్రతిపాదనలు

- తరువాయి 2లో..

## పేపర్ లీక్‌లపై ఉక్కుపాదం..

### లోక్‌సభలో పరీక్షల సవరణ బిల్లుకు ఆమోదం

- పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లు 2026కు లోక్‌సభ ఆమోదం
- పరీక్షల అక్రమాలకు పాల్పడితే 10 ఏళ్ల జైలు, రూ.10 కోట్ల వరకు జరిమానా
- ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు.. మూడు నెలల్లోగా తీర్పునకు నిబంధన
- నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థుల నిరసనలు, మంత్రి రాజీనామా నేపథ్యంలో ఈ పరిణామం
- పరీక్షల వ్యవస్థలో పారదర్శకత పెంచడమే లక్ష్యమని ప్రభుత్వం వెల్లడి



**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసిన పరీక్షల పేపర్ లీకేజీలు, అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమైంది. ఇందులో భాగంగా 'పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లు–2026'కు లోక్‌సభ బుధవారం ఆమోదముద్ర వేసింది. రెండు రోజుల పాటు వాడివేడిగా సాగిన చర్చల అనంతరం వాయిస్ ఓటు ద్వారా ఈ కీలక బిల్లును సభ ఆమోదించింది. పరీక్షల వ్యవస్థలో పారదర్శకతను పెంచడం, విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకొచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. 2024 నాటి చట్టానికి సవరణలు చేస్తూ రూపొందించిన ఈ కొత్త బిల్లులో అత్యంత కఠినమైన నిబంధనలను చేర్చారు. దీని ప్రకారం పరీక్షల నిర్వహణలో అక్రమాలకు పాల్పడినట్లు రుజువైతే దోషులకు

- తరువాయి 2లో..



## రాజ్యసభలో ఎంపీ చింతకాయల విజయ్ ఉద్వేగభరిత ప్రసంగం

### అల్లూరి సీతారామరాజు త్యాగం, నర్సీపట్నం ప్రాశస్త్యం పై కీలక వ్యాఖ్యలు

రాజ్యసభలో ప్రవేశపెట్టిన 'నేషనల్ ఆనర్ అమెండ్‌మెంట్ బిల్లు'పై జరిగిన చర్చలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఎంపీ చింతకాయల విజయ్ ప్రసంగిస్తూ, తన స్వస్థలమైన ఆంధ్రప్రదేశ్ లోని నర్సీపట్నం ప్రాంత ప్రాశస్త్యాన్ని, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు త్యాగనిరతిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, జాతీయ గేయం 'వందేమాతరం' దేశభక్తికి, ప్రజాస్వామ్య శక్తికి మరియు జాతీయ ఆత్మకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంలో విప్లవ వీరుల త్యాగాలను గుర్తుచేస్తూ, ఆంధ్రప్రదేశ్‌లోని నర్సీపట్నం ప్రాంతానికి స్వాతంత్ర్య సమరంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట భూమిగా నర్సీపట్నం చరిత్ర పుటల్లో నిలిచిపోయిందని వివరించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అల్లూరి సీతారామరాజును చెట్టుకు కట్టేసి అత్యంత పూరంగా కాల్చి చంపిన సమయంలోనూ, ఆయన నోటి నుండి వచ్చిన చివరి శబ్దం 'వందేమాతరం' అని ఎంపీ విజయ్ ఉద్వేగంగా సభ దృష్టికి తెచ్చారు. ఆ మహనీయుని త్యాగానికి గౌరవంగా ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఆంధ్రప్రదేశ్ వచ్చి అల్లూరి సీతారామరాజుకు శిరస్సు వంచి ప్రణామాలు అర్పించారని గుర్తుచేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం బంకించంద్ర ఛటర్జీ, ఖుదీరామ్ బోస్, వీర్ సావర్కర్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి మహనీయులు 'వందేమాతరం' స్ఫూర్తితోనే పోరాటాలు చేశారని తెలిపారు. మన మనుగడ, మరణం అంతా దేశం కోసమే కావాలని, చివరికి మన అస్థికలు గంగాజలంలో కలిసే వేళ కూడా 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' అనే శబ్దాలే వినపడాలని పిలుపునిచ్చారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ కవితా పంక్తులను ప్రస్తావిస్తూ, అందరం కలిసికట్టుగా ముందుకు సాగినప్పుడే దేశం పురోగమిస్తుందని స్పష్టం చేశారు. 'వందేమాతరం' కు సముచిత గౌరవం కల్పించేలా చర్యలు తీసుకున్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, అలాగే తనకు రాజ్యసభలో మాట్లాడే అవకాశం కల్పించిన తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లకు ఎంపీ చింతకాయల విజయ్ ధన్యవాదాలు తెలిపారు.

## ఏపీలో పెట్టుబడులకు తైవాన్ ఆసక్తి..

### చంద్రబాబు, లోకేశ్ తో దిగ్గజ కంపెనీల ప్రతినిధుల భేటీ

- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ తో వేర్వేరుగా భేటీ అయిన తైవాన్ పారిశ్రామిక ప్రతినిధులు
- ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల తయారీ రంగాలపై ప్రధానంగా చర్చలు
- రాష్ట్రంలో పారిశ్రామిక అనుకూల విధానాలను వివరించిన ముఖ్యమంత్రి
- ఏపీ యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలపై కీలక ఒప్పందాలు
- తయారీ, సాంకేతిక రంగాల్లో పరస్పర సహకారానికి అంగీకారం



**అమరావతి, జులై 29 తెలుగురాష్ట్రం ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్‌ను ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నాల్లో కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు తైవాన్‌కు చెందిన పలు దిగ్గజ కంపెనీలు ఆసక్తి చూపాయి. ఈ మేరకు తైవాన్ పారిశ్రామిక ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం బుధవారం అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ లతో వేర్వేరుగా సమావేశమైంది. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, ఐటీ, అధునాతన తయారీ రంగాల్లో ఏపీతో భాగస్వామ్యం పెంచుకోవడంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించారు. డెల్టా ఎలక్ట్రానిక్స్, బెన్‌క్యూ, సీబీటీసీ బ్యాంక్, డైమెర్కో, మాస్టర్ హిల్, శాండ్ సన్, జిలీ కన్‌స్ట్రక్షన్స్ వంటి పలు అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఈ బృందంలో ఉన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలకు అందుబాటులో ఉన్న సానుకూల వాతావరణాన్ని వారికి వివరించారు. ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, పోర్టులు, విమానాశ్రయాలు, పటిష్టమైన రోడ్డు, రైలు మార్గాల ద్వారా బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌ను రాష్ట్రం కలిగి ఉందని తెలిపారు. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, ఎగుమతి ఆధారిత పరిశ్రమలపై తమ ప్రభుత్వం

- తరువాయి 2లో..

## భోగాపురం ఎయిర్‌పోర్టు క్రెడిట్ చోరీకి బాబు ప్రయత్నాలు - జగన్

**అమరావతి, జులై 29 తెలుగురాష్ట్రం ప్రతినిది** ఉత్తరాంధ్ర అభివృద్ధిలో మైలురాయిగా నిలవనున్న భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం



ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న వేళ, దాని శ్రేయస్సు (క్రెడిట్) కోసం ఏపీ రాజకీయాల్లో తీవ్ర స్థాయిలో వివాదం చెలరేగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏమీ చేయకుండానే ప్రాజెక్టు క్రెడిట్‌ను దొంగిలించేందుకు (క్రెడిట్ చోరీ) ప్రయత్నిస్తున్నారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. సోషల్ మీడియా వేదిక 'ఞ' లో వీడియోతో కూడిన సందేశాన్ని పోస్ట్ చేసిన జగన్... "2019 ఎన్నికలకు కేవలం నెల రోజుల ముందు హడావిడిగా శంకుస్థాపన రాయి వేయడం తప్ప టీడీపీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు" అని మండిపడ్డారు. ఏ కాంట్రిబ్యూషన్ లేకుండా క్రెడిట్ కొట్టేయడమే చంద్రబాబు మార్కు

- తరువాయి 2లో..

## ప్రజల భద్రత, వన్యప్రాణుల సంరక్షణకు సమాన ప్రాధాన్యం

**దశాబ్దాల నుంచి నెలకొన్న మానవ--ఏనుగు సంఘర్షణలకు**
**శాస్త్రీయ పరిష్కారంగా గుచ్చిమి ఎలిఫెంట్ క్యాంప్**
**ఆధునిక సాంకేతికతతో మన్యంలో అటవీ ఏనుగుల సమస్యకు పరిష్కారం**
**రైతుల పంటలు, ప్రజల ప్రాణాలకు రక్షణకు కీలక ముందడుగు**
**గుచ్చిమి కుంకీ ఏనుగుల శిబిరాన్ని వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్**



**అమరావతి, జులై 29 తెలుగురాష్ట్రం ప్రతినిది** 'ప్రకృతి మనకు చెందినది కాదు... మనమే ప్రకృతికి చెందినవాళ్లం. అందుకే ప్రకృతితో సామరస్యంగా జీవించాలి. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యత ఉన్నప్పుడే స్థిరమైన ప్రగతి సాధ్యమవుతుంది. ప్రజల భద్రతతోపాటు వన్యప్రాణుల సంరక్షణపైనా ప్రభుత్వానికి బాధ్యత ఉంది. అదే దృక్పథంతో మానవ, ఏనుగు సంఘర్షణలను తగ్గించడానికి గుచ్చిమి ఎలిఫెంట్ క్యాంప్‌ను ఏర్పాటు చేశామ'ని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ తెలిపారు. పార్వతీపురం

- తరువాయి 2లో..



## అతి త్వరలో 10,060 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు..

### మంత్రి లోకేష్

- జాబ్ కేలండర్-2026 రెండో దశ ఉద్యోగాల భర్తీకి కొత్త తేదీ ఖరారు
- సెప్టెంబర్ 15న 3,168 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల
- 3, 4 దశల్లోని 5,369 పోస్టులకు అక్టోబర్ 15న ప్రకటన
- ఉద్యోగాల భర్తీలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు ఆదేశం
- మొత్తం 10,060 పోస్టుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయం



**అమరావతి, జులై 29 తెలుగురాష్ట్రం ప్రతినిది** రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో ఎలాంటి న్యాయపరమైన, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా నోటిఫికేషన్లు విడుదల చేయాలని విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను స్పష్టంగా ఆదేశించారు. జాబ్ కేలండర్–2026 అమలుపై ఆయన అధ్యక్షతన ఏర్పాటైన మంత్రుల బృందం బుధవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించింది. ఈ సమావేశానికి పలువురు మంత్రులు ఆన్‌లైన్ ద్వారా హాజరు కాగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా కీలక అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు, వాటి భర్తీకి అనుసరించాల్సిన విధివిధానాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రుల బృందానికి వివరించారు. జాబ్ కేలండర్–2026లో భాగంగా ప్రకటించిన 10,060 ఉద్యోగాలను మొత్తం నాలుగు దశల్లో భర్తీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా తొలి దశలో వివిధ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి ఈ ఏడాది మే 15నే నోటిఫికేషన్ జారీ చేసిన విషయాన్ని అధికారులు గుర్తు చేశారు. రెండో దశ కింద 3,168 పోస్టులకు వాస్తవానికి ఆగష్టు 15న నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంది. అయితే, రాష్ట్రపతి ఉత్తర్వుల

- తరువాయి 2లో..

## రైతులను ఆదుకోవడమే కూటమి లక్ష్యం..

- నెగిటివ్ స్టేట్‌మెంట్లతో రైతులను మరింత నష్టపెట్టొద్దు: మంత్రి అచ్చెన్నాయుడు
- పొగాకు రైతులకు కేజీకి రూ.20 సాయం.. 94 మిలియన్ కేజీల కొనుగోలుకు చర్యలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ.188 కోట్లతో రైతులకు అండగా నిలుస్తున్నాం
- రైతులకు ఉపయోగపడే నిర్మాణాత్మక సలహాలు ఇస్తే స్వాగతిస్తాం.. జగన్ రైతులకు మంచి చేసే మాటలు మాట్లాడాలి



**అమరావతి, జులై 29 తెలుగురాష్ట్రం ప్రతినిధి** మిత్రపక్షంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా.. రాజకీయ నాయకుడిగా రైతుల శ్రేయస్సు కోరుకోవడం ప్రధాన లక్షణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. రైతులకు మేలు చేసే సహేతుకమైన, నిర్మాణాత్మకమైన సలహాలను ఏ రాజకీయ పార్టీ నుంచి వచ్చినా ప్రభుత్వం తప్పకుండా స్వాగతిస్తుందని తెలిపారు. అయితే ప్రభుత్వం రైతుల సమస్యలపై సక్రమంగా స్పందిస్తూ, వారికి అండగా నిలుస్తున్న సమయంలో నెగిటివ్ స్టేట్‌మెంట్లతో రైతులను మరింత ఇబ్బందుల్లోకి నెట్టడం సరికాదని హితవు పలికారు. పొగాకు రైతులను గతంలోనూ.. ఇప్పుడూ.. సక్రమంగా ఆదుకున్నది తెదేపా, కూటమి ప్రభుత్వాలేనని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

- తరువాయి 2లో..

తెలుగురాష్ట్రం దినపత్రిక

## సంపాదకీయం

# జీవ వైవిధ్య పరిరక్షణతోనే
# మానవాళి మనుగడ

ప్రపంచ వ్యాప్తంగా జులై 29న అంతర్జాతీయ పులుల దినోత్సవం నిర్వహిస్తారు. పులుల ఆవాసాల రక్షణ, విస్తరణకు ప్రోత్సహించడానికి, పులులు పరిరక్షణపై అవగాహన ద్వారా పొందే మద్దతుకోసం 2010 నుండి ప్రతి సం వత్సరం ఈ దినోత్సవం నిర్వహిస్తున్నారు. 2010లో రష్యా లోని సెయింట్ పీటర్స్ బర్గ్ నగరంలో జరిగిన పులుల సం రక్షణ సమావేశంలో ఈ అంతర్జాతీయ పులుల దినోత్సవం ప్రకటించబడింది. పులుల సహజ ఆవాసాలను పరిరక్షించే విధంగా వ్యవస్థను ప్రోత్సహించడం, పులి సందక్షణగురించి ప్రజలలో అవగాహన పెంచి వారినుండి సహాయాన్ని అందు కోవడం ఈ దినోత్సవ ముఖ్యోద్దేశ్యం. ఈ దినాన్ని పురస్క రించుకొని పులుల సంరక్షణ, వాటి సంతతి వృద్ధికి తీసుకో వాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల గురించి ప్రణాళికలు ప్రభుత్వాలు సిద్ధం చేసుకుంటాయి.

### అంత రించిపోతున్న జాబితాలో

పులులు ఎక్కువ కాలం తమ తల్లిదండ్రులపై ఆధారపడవు. తమ కాళ్లపై తాము నిలబడటానికి ఇష్టపడతాయి. రెండేళ్లు కాగానే విడిగా వెళ్లి పోతాయి. మగ పులులకు మూడేళ్ల తర్వాత సెక్సువల్ మెచ్యూరిటీ వస్తుంది. ఆడ పులులకు నాలుగేళ్ల తర్వాత అది వస్తుంది. పులులు 20 ఏళ్ల దాకా బతుకుతాయి. పులి పిల్లలు పుట్టినప్పుడు. వాటికి కళ్లుకనపడవు. తమ తల్లినుంచి వచ్చే వాసనను బట్టీ తల్లిని అనుసరిస్తాయి. పులి పిల్లల్లో సగం ఆకలితో చనిపోతాయి. చలికి వాతావరణ పరిస్థితు లకు తట్టుకోలేక చనిపోతాయి. ప్రతీ పులికీ చారలు వేర్వేరుగా ఉంటాయి. మనుషుల్లో ఏ ఇద్దరికీ ఒకేలాంటి వేలి ముద్రలు ఉండనట్లే ఏ రెండు పులులకూ ఒకేరకమైనచారలు ఉండవు. పులులు బాగా ఈదగలవు. ఆహారం కోసం చాలా దూరం ఈదుతూ వెళ్లగలవు. సింహాలు గుంపులుగా జీవి స్తాయి. పులులు విడివిడిగా జీవిస్తాయి. ప్రతీ వులీ తన కంటూ ప్రత్యేక ప్రాంతాన్ని ఎంచుకుంటుంది. బాగా పెరిగిన పులి 140 కేజీల నుంచి 300 కేజీల దాకా ఉంటుంది. పులులు గంటకు 65 కిలోమీటర్ల వేగంతో పరుగెడతాయి. పులుల పాదాల కింద మెత్తగా ఉండి, నడిచేటప్పుడు శబ్దం రాదు. వేటాడేటప్పుడు నిశ్చ బ్దంగా వచ్చి పరుగెడతాయి. పులిని, 1986 నుండి ఐయుసిఎన్ రెడ్ జాబితాలో అంత రించిపోతున్న జాబితాలో చేర్చారు. గత 100 సంవత్సరా లలో, 97 శాతం అడవి పులులను ప్రపంచం కోల్పోయిం ది. 20వ శతాబ్దపు ప్రారంభంలో పులి లెక్కింపులో లక్ష ఉన్నట్లు తెలగా, 2013లో 3274కు తరువాత 2014లో 3200 తగ్గిపోయాయి.

### సహజ ఆవాసం కోల్పోయాయి

మానవులు నగరాల విస్తరణ, వ్యవ సాయం తదితర కారణాలవల్ల పులుల93శాతం మేర సహ జ ఆవాసం కోల్పోయాయి. అంతేకాకుండా, మానవ వన్య ప్రాణి సంఘర్షణ, వాతావరణ మార్పుకూడా పులులజనాభా క్షీణతకు, మనుగడ నష్టానికి కారణాలు, ప్రపంచ దేశాల్లో, అత్యధిక సంఖ్యలో 2226 పులులతో భారత దేశం ఉంది. భారత దేశం తర్వాత 500పులులతో మలేషియా అనుసరిస్తున్నది. 2004 లో 440 పులులతో మూడో స్థానంలో ఉన్న బంగ్లాదేశ్, టైగర్ సెన్సస్ 2015లో 106కు పులుల జనాభా క్షీణతను చవిచూసింది. పులులు అంతరించిపో కుండా రక్షించడానికి 2010లో రష్యాలోని సెయింట్ పీటర్స్ బర్గ్ టైగర్ సమ్మిట్వద్ద పులుల దినోత్సవం నిర్వహించారు. జాతీయ పులుల సంరక్షణ ప్రాధికార సంస్థ (నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ ఎన్టీసీఏ) దేశవ్యాప్తంగా పులులను లెక్కిస్తుంది. రాష్ట్రాల్లోని అన్ని అడ వుల్లో నాలుగేళ్లకోసారి ఈ గణన జరుగుతుంది. వన్యప్రాణుల గణాంక సేకరణ దేశంలోని అన్ని ఆటవీ ప్రాంతాల్లో జరుగు తుంది. అటవీ సిబ్బంది రోజూ సుమారు నాలుగు కిలోమీ టర్లు నడుచుకుంటూ వెళ్లి, పులులతో పాటు ఇతర వన్యప్రాణుల ఆధారాలను అన్వేషిస్తారు.

### వన్యప్రాణుల లెక్కింపులో అత్యాధునిక సాంకేతికత

2014 నుండి ఎన్టీసీఏ వన్యప్రాణుల లెక్కింపులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన కెమెరాలను వాడుతోంది. వీటిని వన్యప్రాణులు తిరిగే ప్రదేశాల్లో ఎదురెదురుగా చెట్లకు అమరుస్తారు. ఒకటి నుంచి రెండు అడుగుల ఎత్తులో ఉంచే ఈ కెమెరాలు 24 గంటలూ వాటంతటవే పనిచేస్తాయి. చిత్రాల్లోని జంతువుల ఎత్తు, చారలు, నడకను పరిగణనలోకి తీసుకొని వాటి సంఖ్యను లెక్కగడతారు. పులుల ఆవాసా నికి ప్రపంచంలోనే భారతదేశం అనువైన ప్రాంతం. దేశంలో క్రమంగా పులుల జనాభా పెరిగిపోతోంది. 2006లో1,411, 2010లో 1,726, 2014లో 2,226 పులులుండగా, 2018లో ఆనంఖ్య 2,967కు చేరుకుంది. ప్రతి నాలుగేం డ్లకు ఒకసారి పులుల గణనచేపడుతారు. 2014లో అవిభాజ్య ఆంధ్రప్రదేశ్లో పులుల సంఖ్య 68కాగా, 2018 నాటికి ఏపీ, తెలంగాణాల్లో కలిపి వీటి సంఖ్య 74కు చేరింది. ఏపీలో 48, తెలంగాణాలో 26పులులున్నట్లు రికార్డులు చెపుతున్నా యి. దేశంలోని అతిపెద్ద అభయారణ్యాల్లో ఒకటైన నాగా ర్జునసాగర్ శ్రీశైలం పులుల అభయారణ్యంలో 2006లో 95 పులులుండేవి. 2010లో వీటి సంఖ్య 72కు, 2014 నాటికి 68కి తగ్గింది. అయితే, 2018 లెక్కల్లో ఈ సంఖ్య పెరిగింది. రాచఠీవికి పెట్టింది. పేరైన పులి భారతదేశ జాతీయ జంతువు. 1972లోనే పులిని జాతీయ జంతువుగా ప్రకటించిన భారత్ మరుసటి ఏడాది టైగర్ ప్రాజెక్ట్ను ప్రారంభించింది.

### దేశంలో 48 పులి అభయారణ్యాల

పులుల్ని వేటాడే వారికి కఠిన శిక్షలుపడేలా చట్టాలు తెచ్చింది. వాటి సంరక్షణ కోసం భారీగా ఖర్చు చేస్తోంది. దేశంలో 48 పులి అభయారణ్యాలను ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా ఆలిండియా టైగర్ ఎస్టిమేషన్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ అడవుల్లో 26 పులులు ఉన్నట్లు తేలింది. గతంలో 20 పులులు ఉన్నట్లు ఓ అంచనా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం, అటవీశాఖ చేపట్టిన అటవీ రక్షణ చర్యలవల్లే పులుల సంఖ్య పెరిగేందుకు దోహద పడ్డాయి. తెలంగాణాలో పులులసంఖ్య పెంచే కార్యక్రమాలను రాష్ట్ర అటవీశాఖ ఆధ్వర్యంలో చర్య లు చేపడుతున్నారు. రాష్ట్రంలో క వ్వాల్, అమ్రాబాద్ రెండు అభయారణ్యాలున్నాయి. రాబోవు రోజుల్లో పులుల అభి వృద్ధికి మరిన్ని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడమే కాకుండా వాటి రక్షణ కోసం వ్యవస్థను కట్టుదిట్టం చేయడానికి, చర్య లు తీసుకుంటున్నారు. పులి చర్మం, గోళ్ల కోసం వాటిని చంపే వారి పట్ల శిక్షలను కఠిన తరం చేసేందుకు కార్యాచరణ అనుసరిస్తున్నారు.

## నేడు ఆంధ్రప్రదేశ్‌కు వర్ష సూచన

అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అలాగే శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు పడతాయని అంచనా వేశారు. మార్కాపురం, నెల్లూరు, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి చినుకులు పడే సూచనలు ఉన్నాయని పేర్కొన్నారు. వర్షం కురిసే సమయంలో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఉరుములు, మెరుపులతో పాటు గాలులు బలంగా వీస్తున్నప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా చెట్ల కింద, భారీ హోర్డింగుల సమీపంలో నిలబడకూడదని, తెగిపడిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

## మోదీ సభ ఏర్పాట్లు..

సిద్ధం చేశారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఈ ప్రాంతంలో సుమారు 20 వేల మందికి పైగా ప్రజలకు ఎలాంటి రద్దీ లేకుండా సౌకర్యవంతంగా భోజనాలు వడ్డించే వీలుంటుందని నేతలు తెలిపారు. సభకు వచ్చే ప్రజలకు తాగునీరు, నీడ, పార్కింగ్ మరియు భోజన సదుపాయాల్లో ఎలాంటి లోటుపాట్లు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. దీనిపై మంత్రుల బృందం మరియు జిల్లా ఉన్నతాధికారులు చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు మరియు రెవెన్యూ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేపర్ లీక్‌లపై ఉక్కుపాదం..

### లోక్‌సభలో పరీక్షల సవరణ బిల్లుకు ఆమోదం

గరిష్ఠంగా 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. అంతేగాక దోషుల ఆస్తులను జప్తు చేసే అధికారాన్ని కూడా ఈ చట్టం కల్పిస్తుంది. ఈ తరహా కేసుల విచారణను వేగవంతం చేసేందుకు ప్రత్యేకంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయనున్నారు. ఈ కోర్టులు మూడు నెలల వ్యవధిలోనే విచారణ పూర్తి చేసి తీర్పు వెలువరించాల్సి ఉంటుంది. ఇటీవల నీట్ పేపర్ లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా పెను దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా కఠినమైన చట్టం తీసుకువస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఆ తర్వాత కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. నీట్ అక్రమాలు, ఇతర పరీక్షల్లో అవకతవకాలపైన జులై 20న 'కాక్‌రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఆధ్వర్యంలో ఢిల్లీలో 'సంసద్ చలో' పేరిట వందలాది మంది విద్యార్థులు భారీ నిరసన చేపట్టారు. ఈ ఆందోళన హింసాత్మకంగా మారడంతో పోలీసులు, నిరసనకారుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ పరిణామాల నేపథ్యంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ జులై 25న తన పదవికి రాజీనామా చేశారు. ఈ రాజకీయ ఒత్తిడి, దేశవ్యాప్త నిరసనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ కఠిన చట్టాన్ని తీసుకురావడం గమనార్హం.

## భోగాపురం ఎయిర్పోర్టు క్రెడిట్ చోరీకి బాబు ప్రయత్నాలు - జగన్

రాజకీయం అని విమర్శించారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో తమ ప్రభుత్వమే అసలైన పునాది వేసిందని జగన్ స్పష్టం చేశారు. జూన్ 2020లో జీఎంఆర్ (+వీ=) సంస్థతో కాన్సెషన్ అగ్రిమెంట్ కుదుర్చుకోవడం నుంచి ల్యాండ్ అక్విజిషన్, ఆర్ అండ్ ఆర్ (=ఴ=) ప్యాకేజీలు, కేంద్ర ప్రభుత్వ ఎన్‌వోసీలు (చీఉజం), విద్యుత్, నీటి వసతి మరియు ఫైనాన్షియల్ క్లోజర్ వరకు అన్ని కీలక ఘట్టాలు తమ పాలనలోనే పూర్తయ్యాయని వివరించారు. భూసేకరణ, పునాది మౌలిక సదుపాయాల కోసం తమ ప్రభుత్వం దాదాపు రూ.1,200 కోట్లు ఖర్చు చేసిందని, కోవిడ్ సంక్షోభంలోనూ పనులు వేగవంతం చేసి 2026 నాటికి విమానాల రాకపోకలు ప్రారంభమవుతాయని తామే అప్పట్లో ప్రకటించామని గుర్తుచేశారు. "ఏమీ చేయకుండా కేవలం ప్రచారం చేసుకోవడం మానుకోవాలని, 80 ఏళ్లు వస్తున్న వయసులోనైనా నిజాయితీగా వ్యవహరించాలి" అని చంద్రబాబుకు హితవు పలికారు.

## ఏపీలో పెట్టుబడులకు తైవాన్ ఆసక్తి..

ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే సంస్థలకు విధానపరమైన స్థిరత్వం, వేగవంతమైన అనుమతులు, పూర్తిస్థాయి ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. భారత్‌లో తమ దేశ సంస్థలు ఇప్పటికే తయారీ రంగంలో కీలకంగా ఉన్నాయని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కార్యకలాపాలు విస్తరించేందుకు గల అవకాశాలను పరిశీలిస్తున్నామని తైవాన్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి తెలిపారు. తయారీ రంగం, సాంకేతికత, పారిశ్రామికాభివృద్ధిలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని ఇరుపక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చాయి.

### మంత్రి లోకేశ్ తో నైపుణ్యాభివృద్ధిపై చర్చలు

అనంతరం ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ తో తైవాన్ ప్రతినిధి బృందం ప్రత్యేకంగా సమావేశమైంది. ఈ సమావేశంలో ప్రధానంగా మానవ వనరుల అభివృద్ధి, ఏపీ యువతకు నైపుణ్యాల కల్పనపై చర్చించారు. తైవాన్ తయారీ, సాంకేతిక రంగాల్లోని ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేలా ఏపీ యువతకు అవసరమైన శిక్షణ, ఉన్నత విద్యా భాగస్వామ్యంపై లోకేశ్ వారితో విస్తృతంగా మాట్లాడారు. ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ల తయారీ, ప్రిసిషన్ ఇంజనీరింగ్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్ వంటి హై-స్కిల్ రంగాలలో పరస్పర సహకారానికి నిర్ణయించారు. ఈ సందర్భంగా ప్రపంచ స్థాయి నైపుణ్య గ్రిడ్‌ను నిర్మించడం, యువతకు మాండరిన్ భాషలో శిక్షణ, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సర్టిఫికేషన్, ఇంటర్న్‌షిప్‌లు, విద్యార్థి-ఫ్యాకల్టీ మార్పిడి కార్యక్రమాలు, సంయుక్త పరిశోధనలపై కూడా చర్చలు జరిగాయి. ఏపీ, తైవాన్ మధ్య సంబంధాలలో ఈ సమావేశాలు ఒక కీలక మైలురాయిగా నిలవనున్నాయి. పారిశ్రామిక పెట్టుబడులతో పాటు, నైపుణ్యం కలిగిన మానవ వనరులను అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతం ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## ప్రజల భద్రత, వన్యప్రాణుల సంరక్షణకు సమాన ప్రాధాన్యం

మన్యం జిల్లా సీతానగరం మండలం గుచ్చిమిలో ఏర్పాటు చేసిన కుంకీ ఏనుగుల శిబిరాన్ని శ్రీ పవన్ కళ్యాణ్ గారు బుధవారం వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఴ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కె.అచ్చెన్నాయుడు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి గారు పాల్గొన్నారు. అడవి ఏనుగుల సంచారాన్ని సమర్థవంతంగా నియంత్రించడం, ప్రజల ప్రాణాలు, రైతుల పంటలను రక్షించడం, దశాబ్దాల నుంచి ఉన్న మానవ--ఏనుగు సంఘర్షణను నివారించడమే లక్ష్యంగా ఈ శిబిరం పని చేయనుంది.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "అటవీ ప్రాంతం నుంచి ఏనుగులు గ్రామాల్లోకి ప్రవేశించడం, రైతుల పంటలను ధ్వంసం చేయడం, ప్రజలు రాత్రివేళ భయాందోళనల మధ్య జీవించడం వంటి సమస్యలు పార్వతీపురం మన్యం జిల్లాలో చాలా కాలంగా కొనసాగుతున్నాయి. ఉత్తరాంధ్రలో పర్యటిస్తున్నప్పుడు పాలకొండ శాసనసభ్యులు శ్రీ నిమ్మక జయకృష్ణ గారు, కొంత మంది స్థానిక ప్రజలు సమస్యను నా దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం ప్రభుత్వ బాధ్యతగా భావించి గుచ్చిమి ఎలిఫెంట్ హోల్డింగ్ ఏరియాను ఏర్పాటు చేశాం. ఉత్తరాంధ్రలో మానవ--ఏనుగు సంఘర్షణల నివారణలో ఈ కేంద్రం ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది.

### అదే విజయం రిపీట్ కావాలి

గతంలో పలమనేరు ప్రాంతంలో చేపట్టిన క్లిష్టమైన ఆపరేషన్లలో కుంకీ ఏనుగులు జయంత్, అభిమన్యుతో పాటు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో సమర్థంగా పని చేశారు. ఆధునిక సాంకేతికతను వినియోగించడం ద్వారా మానవ--ఏనుగు సంఘర్షణల కారణంగా సంభవించే మరణాలను 70 శాతానికి పైగా తగ్గించడంతోపాటు, పంట నష్టాలను కూడా గణనీయంగా తగ్గించగలిగారు. అదే విజయాన్ని ఇప్పుడు పార్వతీపురం మన్యం జిల్లాలో కూడా సాధించాలన్నదే ప్రభుత్వ సంకల్పం. మనుషులు, ఏనుగులు మధ్య సామరస్య సహజీవనానికి వేదికగా ఈ గుచ్చిమి ఏనుగుల క్యాంప్ నిలవాలనే ఆశతో దీనిని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అంకితం చేస్తున్నాను.

### కర్ణాటక ప్రజలు, ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు

పార్వతీపురం జిల్లాలో ఈ రోజు మనం ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామంటే దానికి ప్రధాన కారణం కర్ణాటక ప్రభుత్వం, అక్కడి ప్రజలు అందించిన సహకారం. మన విజ్ఞప్తిని గౌరవించి, ఎంతో ఆప్యాయతతో నాలుగు కుంకీ ఏనుగులను మన రాష్ట్రానికి పంపించడం వారి గొప్ప మనసుకు, స్నేహభావానికి నిదర్శనం. ఏనుగులను ఇవ్వడం అనేది సంపద ఇచ్చినట్లు అక్కడ ప్రజలు భావిస్తారు. అయినా తెలుగు ప్రజల రక్షణ కోసం ప్రేమతో కుంకీ ఏనుగులను మన రాష్ట్రానికి పంపించిన కర్ణాటక ప్రభుత్వం, ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ డి కె శివకుమార్ గారికి, మాజీ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధరామయ్య గారికి, అప్పటి అటవీశాఖ మంత్రి, ప్రస్తుత పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఈశ్వర్ ఖండ్రే గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. వారి సహకారం, స్నేహభావం రెండు రాష్ట్రాల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత పెంచాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం శాసనసభ్యులు శ్రీ బోనెల విజయ్ చంద్ర, పాలకొండ శాసనసభ్యులు శ్రీ నిమ్మక జయకృష్ణ, శాసన సభ విప్ శ్రీమతి తోయక జగదీశ్వరి, అటవీ పర్యావరణశాఖల ముఖ్యకార్యదర్శి శ్రీ కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ శ్రీ పి.వి.చలపతిరావు, అటవీశాఖ సలహాదారు శ్రీ మల్లికార్జునరావు, సీసీఎఫ్ వైల్డ్ లైఫ్ శ్రీ ఎన్. నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి నందిని సలారియా, విశాఖపట్నం చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీ ఐ.కె.వి.రాజు, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్రీ ఎన్. ప్రభాకర రెడ్డి, పార్వతీపురం మన్యం జిల్లా అటవీ అధికారి శ్రీమతి ప్రసూన పాల్గొన్నారు.

## అతి త్వరలో 10,060 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు..

అమలులో ఎదురైన కొన్ని సాంకేతిక ఇబ్బందులు, ఉద్యోగ సంఘాల నుంచి వచ్చిన వినతుల నేపథ్యంలో ఈ ప్రక్రియలో స్వల్ప జాప్యం జరిగింది. ఈ కారణాలను పరిగణనలోకి తీసుకున్న మంత్రుల బృందం, రెండో దశ నోటిఫికేషన్‌ను సెప్టెంబర్ 15న విడుదల చేయాలని నిర్ణయించింది.

### 3, 4 దశల నోటిఫికేషన్లు అక్టోబర్‌లో

జాబ్ కేలండర్‌ను వేగంగా పూర్తి చేసేందుకు వీలుగా మూడు, నాలుగు దశల ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్‌ను ఒకేసారి అక్టోబర్ 15న విడుదల చేయాలని మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. మూడో దశలో 2,388 పోస్టులు, నాలుగో దశలో 2,981 పోస్టులు భర్తీ చేయనున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆయా శాఖల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఖాళీలను భర్తీ చేయాలని, ఆ దిశగా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. రెండో దశలో భర్తీ చేయనున్న 3,168 పోస్టుల్లో అత్యధికంగా 2,225 పోస్టులు హోంశాఖ పరిధిలోనే ఉన్నాయని అధికారులు తెలిపారు. గ్రూప్-1లో ప్రస్తుతం గుర్తించిన పోస్టుల సంఖ్యను మరింత పెంచాల్సిన అవసరం ఉందని మంత్రుల బృందం ఈ సందర్భంగా అభిప్రాయపడింది. మొత్తం 10,060 పోస్టుల భర్తీ ప్రక్రియలో ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా, సకాలంలో పూర్తి చేసి, ప్రతి ఏటా జాబ్ కేలండర్ విడుదల చేసే సంప్రదాయాన్ని కొనసాగించాలని లోకేశ్ దిశానిర్దేశం చేశారు. జాబ్ కేలండర్-2026కు సంబంధించిన పూర్తిస్థాయి ఖాళీల వివరాలను ఈ నెల 6న జరగనున్న కేబినెట్ సమావేశం ముందు ఉంచనున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో మంత్రులు వంగలపూడి అనిత, పి. నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, కందుల దుర్గేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ రాజీవ్ కుమార్ మీనా, ఆర్థికశాఖ కార్యదర్శి వినయ్ చంద్, ఏపీపీఎస్సీ కార్యదర్శి రవి సుభాష్ పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవడమే కూటమి లక్ష్యం..

2014-15లో తొలిసారిగా ఎఫ్‌సీవీ పొగాకు ధరలు పడిపోయినప్పుడు కేజీకి రూ.20 చొప్పున ఆర్థిక సాయం అందించి రైతులను ఆదుకున్నామని గుర్తు చేశారు. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో కేవలం 11 మిలియన్ కేజీల పొగాకు మాత్రమే కొనుగోలు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని గుర్తించి గతంలో హెచ్‌డీ బర్లీ పొగాకును 25 మిలియన్ కేజీల మేర రూ.270 కోట్లతో కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచామని మంత్రి తెలిపారు. రైతు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం బాధ్యతగా స్పందించాలన్నదే తమ విధానమని స్పష్టం చేశారు.

ప్రస్తుతం అంతర్జాతీయ యుద్ధ పరిస్థితులు, బ్రెజిల్, టాంజానియా వంటి దేశాల నుంచి తక్కువ ధరలకు పొగాకు అందుబాటులో ఉండటం, అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితుల కారణంగా ఎఫ్‌సీవీ పొగాకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అచ్చెన్నాయుడు వివరించారు. ఈ పరిస్థితుల్లో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, మరోవైపు పొగాకు వ్యాపారులు, కంపెనీలపై ఒత్తిడి తీసుకొచ్చి రైతుల నుంచి కొనుగోళ్లు జరిగేలా చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు కూడా ప్రభుత్వం చేసిన ప్రయత్నం సఫలీకృతమైందని చెప్పారు. ఎన్ని ఆర్థికపరమైన ఒత్తిళ్లు, ఇబ్బందులు ఉన్నప్పటికీ కేంద్రాన్ని ఒప్పించి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పొగాకు రైతులకు కేజీకి రూ.20 చొప్పున సాయం అందించేలా చర్యలు చేపట్టాం. 94 మిలియన్ కేజీల పొగాకు కొనుగోలుకు రూ.188 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధం చేశాం. అతి కొద్ది రోజుల్లోనే ఈ ప్రక్రియను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఎఫ్‌సీవీ పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి టొబాకో బోర్డు, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిరోజూ రైతుల సమస్యలను సమీక్షిస్తూ, ప్రత్యేకంగా దృష్టి సారించి తగిన ఆదేశాలు ఇస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణ, కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన సంప్రదింపుల ఫలితంగానే రైతులకు రూ.188 కోట్ల సాయం అందించే స్థాయికి చేరుకున్నామని స్పష్టం చేశారు. రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఇన్ని చర్యలు తీసుకుంటుంటే జగన్‌మోహన్ రెడ్డికి ఇవేవీ కనిపించడం లేదా? అని మంత్రి ప్రశ్నించారు. నెగిటివ్ స్టేట్‌మెంట్ల ద్వారా మార్కెట్‌ను ప్రభావితం చేసి, రైతుల్లో ఆందోళన పెంచేలా వ్యవహరించడం వల్ల రైతులకే నష్టం జరుగుతుందని అన్నారు. తన వ్యాఖ్యల వల్ల రైతులు మరింత డిస్ట్రెస్‌లోకి వెళ్లే ప్రమాదం ఉందని, కనీసం ఆ విషయమైనా జగన్‌మోహన్ రెడ్డి ఆలోచించాలని సూచించారు. రైతులకు మంచి చేసే నిర్మాణాత్మక సలహాలు ఇవ్వాలని, అంతే తప్ప రైతులను మరింత ముంచేలా నెగిటివ్ వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు హితవు పలికారు. జగన్‌మోహన్ రెడ్డి రైతులకు మంచి చేసే పని చేయాలి.. రైతులను మరింత నష్టాల్లోకి నెట్టేలా చేసే వ్యాఖ్యలకు స్వస్తి పలకాలి అని మంత్రి సూచించారు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా




తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

గురువారం 30 జులై 2026




## ఉద్యోగ మేళాలో ఎంపికైన 29 మందికి నియామక పత్రాలు అందించిన డి ఆర్ ఓ





**అమలాపురం, జూలై 29 తెలుగు రాష్ట్రం న్యూస్**

జిల్లా కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక ఉద్యోగ మేళాలో 29 మంది అభ్యర్థులు వివిధ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. జిల్లా రెవెన్యూ అధికారి వీర్ల సుబ్బారావు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఒకప్పుడు పరిమిత రంగాలకే పరిమితమైన మహిళలు నేడు పరిశ్రమలు, ఐటీ, వైద్యం, విద్య, పరిపాలన, రక్షణ తదితర రంగాల్లో ఉన్నత స్థానాలు అధిరోహిస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు ముందుకు వచ్చిన మహిళా అభ్యర్థుల ధైర్యసాహసాలను అభినందించారు. వారికి ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులు కూడా ప్రశంసనీయులేనని అన్నారు. ఉద్యోగ జీవితంలో క్రమశిక్షణ, అంకితభావం, నిజాయితీతో విధులు నిర్వర్తించి సంస్థలకు మంచి పేరు తీసుకురావడంతో పాటు కుటుంబ సభ్యులకు గర్వకారణంగా నిలవాలని సూచించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని ఇతర యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వికాస జిల్లా మేనేజర్ గొళ్ళ రమేష్ మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా వికాస ఆధ్వర్యంలో తరచూ ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన నిరుద్యోగ యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగలక్ష్మి, మేజిస్ట్రియల్ సెక్షన్ సూపరింటెండెంట్ రమణకుమారి, లీగల్ సెల్ సూపరింటెండెంట్ సుబ్బలక్ష్మి, కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, వికాస సిబ్బంది పాల్గొని ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆషాఢ సారే మహోత్సం





**డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాముమ్మిడివరం 29 (తెలుగు రాష్ట్రం విలేఖరి)**

చినకోతలంక గ్రామంలో శ్రీ పట్టాభి రామ స్వామి వారి ఆలయంలో వెలసిన శ్రీ విజయ దుర్గమ్మ వారికి గురు పౌర్ణమి సందర్భంగా ఆషాఢ సారే మహోత్సం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో చినకోతలంక గ్రామ ఆడపడుచులు,మహిళలు, సంప్రదాయ దుస్తులు ధరించి ఆషాఢ సారీ తో కలిసి గ్రామ పురవీధులలో మేళతాళాలతో ఊరంతా ఊరేగింపు గా వెలి భక్తి శ్రద్ధలతో అమ్మ వారికి వివిధ రకాల పండ్లు,పూలు,స్వీట్లు తీసుకుని అమ్మవారి ఆలయానికి చేరుకుని ఆలయ పండితుల విశ్వనాథ శాస్త్రి గారు గురుపౌర్ణమి సందర్భంగా స్వామి అమ్మవారు లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ,అమ్మవారికి ఆషాఢ సారీ సమర్పించడం జరిగినది. అనంతరం ప్రసాదం, పులిహోర వితరణ జరిగింది. గ్రామ ప్రజలు , గ్రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం 6.30 నిమసలకు పూర్ణిమ హారతి స్వామి వారికి ఇచే కార్యక్రమం జరుగును

## మందపల్లి పార్వతి అమ్మ వారికి వాడపల్లి వెంకన్న ఆషాడ మాస సారె చీర

### - శాకంబరీ దేవిగా దర్శనమిచ్చిన పార్వతీ అమ్మవారు






**కొత్తపేట, జూలై 29, ( తెలుగు రాష్ట్రం )**

ఆషాఢ శుద్ధ పౌర్ణమి సందర్భంగా గురువారం కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుంచి మందపల్లి పార్వతీ అమ్మవారికి ఆషాడ మాస చీర, సారె సమర్పించే కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఆత్రేయపురం మండలం వాడపల్లి దేవస్థానం వద్ద నుంచి సూపరింటెండెంట్ పులపర్తి రాంబాబు ఆధ్వర్యంలో వేదపండితులు, ఆలయ అధికారులు చీర సారెతో సుమారు 13 కిలోమీటర్ల దూరంలో ఉన్న మందపల్లి మందేశ్వర స్వామి వారి దేవస్థానం వద్దకు చేరుకున్నారు. వారికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ దారపురెడ్డి సురేష్ బాబు ఆధ్వర్యంలో ధర్మకర్తల మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. ప్రధాన ద్వారం నుంచి కోలాటాలు, మంగళ వాయిద్యాలు, భజన బృందాల నామసంకీర్తనలు, బాణసంచా కాల్పుల నడుమ చీర సారెను ఆలయం వద్దకు తీసుకువచ్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. తదుపరి వాడపల్లి దేవస్థానం అర్చకులు, వేదపండితులు, సిబ్బందిని మందపల్లి దేవస్థానం కార్యనిర్వహణాధికారి, ధర్మకర్తల మండలి సభ్యులు ఘనంగా సత్కరించగా, అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించారు. అలాగే ఆషాఢ పౌర్ణమి సందర్భంగా పార్వతి అమ్మ వారికి రకరకాల కూరగాయలతో శాకాంబరీ అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆషాఢ పౌర్ణమి సందర్భంగా ప్రతి ఏడాది వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుంచి శ్రీ మందేశ్వర స్వామి వారి ధర్మపత్ని శ్రీ పార్వతీ అమ్మవారికి చీర, సారె సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోందని ఈ సందర్భంగా ఈఓ సురేష్ బాబు తెలిపారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

## ఇన్వర్టర్ పేలి ప్రమాదానికి గురైన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ చింతా అనురాధ





**అమలాపురం జూలై 29 తెలుగు రాష్ట్రం న్యూస్**

ట్రాన్స్‌ఫార్మర్ హై వోల్టేజ్ కారణంగా ఇంట్లో ఇన్వర్టర్ పేలి ప్రమాదానికి గురైన దేవగుప్తం గ్రామానికి చెందిన పద్మనాభం సింహాద్రి నివాసానికి వెళ్లి, ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించిన అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ అనురాధ వెంట కొనుకు గౌతమి బర్రె సీతారత్నం , సాధనాల వెంకట్రావు సాధనాల శ్రీను , కుడిపూడి సూర్య ప్రకాష్ ఈతకోట సతీష్ తిక్క ప్రసాద్ , కాశి రాజు చుట్టూరి లక్ష్మీ నారాయణ తదితరులు ఉన్నారు

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది





**డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాముమ్మిడివరం ..జులై 29 (తెలుగు రాష్ట్రం విలేఖరి)**

జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశం ముమ్మిడివరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ముమ్మిడివరం నియోజకవర్గ పరిశీలకులు సుంకర పావని, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ పాల్గొని మాట్లాడుతూ పార్టీ యొక్క ఆదేశాల మేరకు తూచా తప్పకుండా అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి ఇద్దరు జోడి సమన్వయంతో సభ్యుల సూచనలు మేరకు పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారు, ఈ పార్టీకి ఉన్నంత విశిష్టత ఏ పార్టీకి ఉండదు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు చేసుకుంటూ వస్తున్నాం అని గత ప్రభుత్వంలో సంక్షేమం అనేదే కనబడలేదు ఈ ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి రెండు చేసుకుంటూ వస్తున్నాం, యువ నాయకులు లోకేష్ ,ఆయనకు వెన్ను దండుగా పవన్ కళ్యాణ్ కూటమి పార్టీని ముందుకు నడిపిస్తూ కూటమి ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నారు అని ఆయన అన్నారు. జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు తీర్మానాలు చేయడం జరిగింది, 1, రైతులకు అందజేస్తున్నణూూ పరిమితి పెంచాలని తీర్మానరూూ×మీ ఖజూజూ ద్వారా అందజేస్తున్న ణూూ పరిమితిని రెండు బస్తాలు నిబంధనలు లేకుండా ఇవ్వాలని, ఎరువుల విషయంలో కూరగాయలు పండిస్తున్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయాలని తీర్మానం. 2, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులకు నియోజకవర్గ సమావేశాలలో ప్రాధాన్యత నియోజకవర్గ మండల పార్టీ సమావేశాలలో ప్రోటోకాల్ పాటించాలని ఈ విషయాన్ని నియోజకవర్గ సభ్యులకు తెలియజేయాలని అదే విధంగా జిల్లా పార్టీ కార్యవర్గం కోరుతూ తీర్మానం.3, కార్యకర్తలకు ఎస్సీ బీసీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వాలిSIR కార్యక్రమంD2D కార్యక్రమం చేస్తున్న అంకితభావంతో పనిచేస్తున్న పార్టీ కార్యకర్తలకు బీసీ ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయడంలో ప్రాధాన్యత ఇవ్వాలని తీర్మానం. ఈ తీర్మానం అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని గుత్తుల సాయి అన్నారు ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు తాడి నరసింహ రావు, దొమ్మేటి రమణ కుమార్, కట్ట సత్తిబాబు దేవు శ్రీను జిల్లా అధికార ప్రతినిధి,సాక సీతా దేవి, గుబ్బల నాగేశ్వరరావు, మల్లాడి వెంకటరమణ, దేవు వెంకటరాజు, చిత్రా సురేష్, ఏళ్ల ఉదయ్, పులివెల ప్రకాష్, భీమవరపు శ్రీను, సత్తి నూకరాజు, నిమ్మకాయల సూరి నారాయణమూర్తి, చుట్టుగుళ్ల దుర్గ వతి కిషోర్, గొల్లపల్లి గోపి మొదలగు వారు పాల్గొన్నారు.





## ముద్రగడ సేవలు చిరస్మరణీయం-ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**రావులపాలెం, జులై 29: ( తెలుగు రాష్ట్రం)**

మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం సేవలు చిరస్మరణీయం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం కాపు కల్యాణ మండపంలో బుధవారం ముద్రగడ పద్మనాభం సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కాపు ఉద్యమ నేత ఆకుల రామకృష్ణ పాల్గొని ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాపు సామాజిక వర్గ హక్కుల సాధన కోసం ముద్రగడ పద్మనాభం జీవితాంతం పోరాడిన నాయకుడని కొనియాడారు. కాపు రిజర్వేషన్ల కోసం అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి సమాజంలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారన్నారు. వెనుకబడిన వర్గాల సంక్షేమం, రైతుల సమస్యల పరిష్కారం, ప్రజా ప్రయోజనాల కోసం ఆయన విశేష కృషి చేశారని గుర్తు చేశారు. కాపు ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయడంలో ముద్రగడ పాత్ర కీలకమని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజ ఐక్యత కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## వాడపల్లిలో టీటీడీ ఆధ్వర్యంలో ఘనంగా గురువందన మహోత్సవం








**ఆత్రేయపురం, జూలై 29, ( తెలుగు రాష్ట్రం ) :**

తిరుమల తిరుపతి దేవస్థానములు (టీటీడీ) దాస సాహిత్య ప్రాజెక్టు, కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం గురువందన మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త పగడాల రామానంద తీర్థ ఆచార్యులు పాల్గొని గురు మహిమ, భారతీయ సనాతన సంప్రదాయంలో గురువుల విశిష్టతను వివరిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ గురు పరంపరను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ ముదునూరి వెంకటరాజు, దేవస్థాన డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, ఆలయ అర్చకులు, వేదపండితులు, అధికారులు, సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

### - కొత్తపేటలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం



**కొత్తపేట, జూలై 29 ( తెలుగు రాష్ట్రం):**

ఎల్‌నినో ప్రభావం వల్ల ఉద్యాన పంటలకు కలిగే నష్టాన్ని తగ్గించే యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు కొత్తపేట మండలం ఏనుగుమహల్ గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం అంబాజీపేట ఉద్యాన పరిశోధన స్థానం (హెచ్‌ఆర్‌ఎస్) ప్రిన్సిపల్ సైంటిస్ట్ పి.అశోక్ ముఖ్య అతిథిగా హాజరై ఎల్‌నినో పరిస్థితుల్లో కొబ్బరి, అరటి, కోకో, కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి ఉద్యాన పంటలను సంరక్షించే విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. నీటి యాజమాన్యం, పోషక నిర్వహణ, సమగ్ర పంట సంరక్షణ చర్యలను పాటించడం ద్వారా నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. ఉద్యాన అధికారి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యాన శాఖ అమలు చేస్తున్న ఎన్‌ఎంఈఓ ఓపీ పథకం, ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్ అరటి పంట బీమా పథకం ద్వారా రైతులకు అందుతున్న సబ్సిడీలు, ఇతర ప్రయోజనాలను వివరించారు. సర్వేశాయి ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వీరభద్రరావు ఆయిల్ పామ్ సాగులో ఆధునిక సాంకేతికతలు, అధిక దిగుబడులు సాధించే మెరుగైన సాగు విధానాలపై రైతులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది బాల, స్వప్న, ఉద్యాన విస్తరణ అధికారి సాయిరామ్, ఆయిల్ పామ్ ఫీల్డ్ అసిస్టెంట్ రవీంద్రతో పాటు పలువురు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## అయితా బత్తుల వారి ఓణీల ఫంక్షన్ లో పాల్గొన్న రమణారావు



**అమలాపురం జూలై 29 తెలుగు రాష్ట్రం న్యూస్**

సమనస గ్రామం మధురపేటలో అయితాబత్తుల వారి ఓణీల కార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంచే రమణారావు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, నక్క సంపత్ కుమార్, ఎలిపే వెంకటేశ్వరరావు, పందిరి సుబ్బరాజు, కందేరి వెంకటేష్, నందెపు శివ, కుంచే సదాశివుడు, నేరడుమెల్లి శ్రీనివాసరావు, కుంచే అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి ఆలయంలో బైక్ చోరీల నిందితుడు అరెస్ట్

### - రూ.3 లక్షల విలువైన 4 మోటార్ సైకిళ్ళు స్వాధీనం



**ఆత్రేయపురం, జూలై 29 ( తెలుగు రాష్ట్రం )**

ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వరుసగా జరుగుతున్న మోటార్‌సైకిల్ చోరీల కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి సుమారు రూ.3 లక్షల విలువైన నాలుగు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఆత్రేయపురం ఎస్సై ఎస్.రాము తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ ఆధ్వర్యంలో రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్. విద్యాసాగర్ పర్యవేక్షణలో బుధవారం ఆత్రేయపురం ఎస్సై ఎస్. రాము తన సిబ్బందితో కలిసి బొబ్బర్లంక సెంటర్ వద్ద విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో దొంగిలించిన మోటార్ సైకిల్ పై వెళ్తున్న దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామానికి చెందిన సబ్బు వీరబాబు (27) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ పార్కింగ్ ప్రాంగణంలో గత కొద్ది రోజులుగా నాలుగు మోటార్ సైకిళ్లను చోరీ చేసినట్లు అంగీకరించాడని ఎస్సై తెలిపారు. నిందితుడి వద్ద నుంచి సుమారు రూ.3 లక్షల విలువైన నాలుగు మోటార్‌సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకుని, అనంతరం నిందితుడిని కొత్తపేట కోర్టులో హాజరుపరచగా 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు తెలిపారు.

## చిక్కం వారి వివాహ వేడుకలో యువ నాయకులు కరణ్



**అమలాపురం జూలై 29 తెలుగు రాష్ట్ర న్యూస్**

ఉప్పలగుప్తం ం మండలం చిక్కం వారి వివాహ వేడుకలో అమలాపురం శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు తనయుడు యువ నాయకుడు కరణ్ తెలుగుదేశం పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# తక్షణమే రాజోలు ఎస్సీ బాలుర హాస్టల్ నిర్మించాలి..

## -దళిత సంఘాల జేఏసీ , వి. సి. కె పార్టీ ఆధ్వర్యంలో ధర్నా.




రాజోలు జూలై 29 (తెలుగురాష్ట్రం న్యూస్ )

రాజోలు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో నిర్మించాల్సిన ఎస్సీ బాలుర వసతి గృహం పనులు మూడేళ్లు గడిచినా ప్రారంభం కాకపోవడంపై ఈరోజు ఎం ఆర్ఓ ఆఫీస్ వద్ద దర్న నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీసీకే పార్టీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ బొంతు రమణ మాట్లాడుతూ, రూ.3 కోట్ల వ్యయంతో ఎస్సీ బాలుర వసతి గృహాన్ని నిర్మిస్తామని శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటి వరకు నిర్మాణ పనులు చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు. శంకుస్థాపన చేసి రెండు ఏళ్ళు కావస్తున్నా పనులు ప్రారంభం కాకపోవడంతో పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై సంబంధిత ఉన్నతాధికారులు, స్థానిక ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగా అన్ని దళిత సంఘాలు తో రాజోలు లో భారీ నిరసన చేపడతామని ప్రభుత్వం ను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు జీ.వి హర్షకుమార్, దళిత చెతన్య వేదిక అధ్యక్షులు బత్తుల మురళి కృష్ణ, ఐఎూా జిల్లా నాయకులు దేవా రాజేందర్ ప్రసాద్తోటే ప్రతాప్, బత్తుల లక్షణ్ రావు, చిలకపాటి శ్రీధర్ లిఖిత పూడి బుజ్జి మట్టా సురేష్, బొంతు మణిరజ్ కలిగిత పల్లంరాజు, బొడ్డ పల్లి ప్రసాద్, బుంగ శ్రీను, కొల్లాబత్తుల సతీష్, జిల్లెల్ల వినోద్, బూసి జాన్ మోసెస్, నెల్లి దుర్గా ప్రసాద్, నల్లి ప్రసాద్ వి. సి. కె పార్టీ జిల్లా కార్యదర్శి కాశీ సాయి కుమార్ , జల్లి అజయ్, నేల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సాహితీసేవతో జ్ఞానపీఠాన్ని అధిరోహించిన' సినారె' డా : చింతకుంట శివారెడ్డి



కడప కల్చరల్ జూలై 29: (తెలు గు రాష్ట్రం)

తెలుగు సాహిత్యం లో వందకు పైగా రచనలు చేసి ప్రత్యేకించి 'విశ్వంభర'తో విశ్వ ఖ్యాతినొంది తన సాహితీసేవతో జ్ఞానపీఠాన్నధిరోహించిన గొప్ప జ్ఞాని డా సి.నారాయణ రెడ్డి అని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంసహాయపరిశోధకులుడా.చింతకుంట శివారెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం బుధవారం డా సి.నారాయణ రెడ్డి 96వ జయం తిని నిర్వహించింది.అనంతరం డా చింతకుంట శివారెడ్డి మా ట్లాడుతూ డా సి.నారాయణ రెడ్డి పరిశోధించి రచించిన 'ఆధుని కాంధ్రకవిత్వం-సంప్రదాయములు, ప్రయోగములు' అనే గ్రంథం గొప్ప ప్రామాణిక గ్రంథంగా సాహి తీ చరిత్రలో నిలిచిపో యిందని అన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంతో సినారెకు చాలా అనుబంధం ఉందని,1998లో ఒకసారి, 2003లో మరోసారి రావడమే కాక రాజ్య సభ సభ్యులుగా ఆయన తన నిధుల నుండి రెండవ అంత స్తుకు రూ.10 లక్షలు ఇచ్చారని అన్నారు.ఈ కార్యక్ర మంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూని యర్ అసిస్టెంట్లు ఆర్.వెంక టరమణ, ఎం.మౌనిక, సిబ్బంది సుమతి, శ్రీనివాసులు, పాఠకులు పవన్కు మార్, సుబ్బ రామిరెడ్డి, మేరి, ప్రభాక రరావు, చంద్రయ్య, గణేష్బాబు, సుద ర్శన్, గంజి కుంట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మంలో గురువు స్థానం గొప్పది: డా చింతకుంట శివారెడ్డి




కడప అర్బన్ జూలై 29:( తెలు గు రాష్ట్రం)

ప్రాచీన గురుకు లాల్లో విద్యను నేర్పించే గురువు స్థానం సనాతన ధర్మంలో గొప్పదని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా.చింతకుంట శివారెడ్డి అన్నారు. కడప ఆర్ట్స్ కాలేజీలోని సంస్కృత విభాగం ఆధ్వర్యంలో బుధవారం గురుపూర్ణిమ, సం స్కృత భాషా దినోత్సవం కార్య క్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా.చింతకుంట శివా రెడ్డి మాట్లాడుతూ వ్యాసుడి జయంతిని గురుపూర్ణిమగా జరుపుకుంటామన్నారు. వేదా లు, పురాణాలు, ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలతోపాటు మహా భారతాన్ని అందించి ఎంతో విజ్ఞానాన్ని ప్రపంచానికి పంచి పెట్టిన గొప్ప జ్ఞాని వ్యాసమహర్షి అని అన్నారు. తల్లిదండ్రుల తరువాత గురువుకే ఉన్నత స్థానముందని, అలాంటి గురు వుకి ఋణపడి ఉండడం ప్రతి విద్యార్థి కర్తవ్యమని అన్నారు. మంచి కోరి సలహాలు, సూచ నలు ఇచ్చే ఏ వ్యక్తి అయినా గురువుతో సమానమని అ న్నారు. సంస్కృతంలో అనేక వైజ్ఞానిక అంశాలున్నాయని, వాటిని సరైన తీరుగా పరిశోధన చేస్తే అనేక గొప్ప గొప్ప సంగతు లు వెలుగుచూస్తాయన్నారు. సభాధ్యక్షులు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జె.వెంకట లక్ష్మి మాట్లాడుతూ విద్య అనేది గురుముఖతః నేర్చుకున్న ప్పుడే నాణ్యత ఉంటుందని, ఎలాంటి విషయాలు నేర్చుకో వాలన్నా గురువు ప్రధాన్యత ఎక్కువగా ఉంటుందన్నారు. ఉదయాన్నే ఓంకారాన్ని ఉచ్చరిం చడం ద్వారా విద్యార్థుల వ్యక్తి త్వ వికాసానికి దోహదప డుతుం దన్నారు. గరుముఖతః విద్యను అభ్యషించడం వల్ల కులమత భేదాలు, హెచ్చుతగ్గులు లేకుం డా అందరూ సమానమనే భా వనతో విద్యార్థి వ్యక్తిత్వం నిలిచి పోతుందన్నారు. కార్యక్రమాన్ని సంస్కృత శాఖ అధ్యాపకులు డా.టి.వెంకటేశ్వర్లు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్డా.జి.వెంకటసుబ్బయ్య, తెలుగు అధ్యాపకులు డా.పొది లి నాగరాజు, డా.ఎల్.రాజీవ్ బాబు, హిందీశాఖ అధ్యాపకులు డా.రమేశ్ యాదవ్, ఆంగ్లశాఖ అధ్యాపకులు డా.టి.వెంకట రమణ, బోధనేతర సిబ్బంది, ఆర్ట్స్ కళాశాల విద్యార్థినీ విద్యా ర్థులు పాల్గొన్నారు.

# కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీగారిని కలసిన కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి

కడప జూలై 29 తెలుగు రాష్ట్రం ప్రతినిధి.



వైఎస్సార్ జిల్లాలోని ముద్దనూరు నుంచి కడప వరకూ ఉన్న రోడ్డను నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేయాలని ......కడప ఇర్కాన్ సర్కిల్ నుంచి జేఎంజే సర్కిల్ వరకూ ఉన్న రోడ్డను 4 లైన్లుగా మార్చాలని ....,పెరిగిన వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకొని కడప కార్పొరేషన్ పరిధిలోని ఇర్కాన్ సర్కిల్ నుంచి ఐటీఐ సర్కిల్ వరకూ ఫుట్ పాత్ లను, ఇంటర్ లాకింగ్ పేవర్ బ్లాక్స్ తో పార్కింగ్ ఏర్పాటు, స్టార్మ్ వాటర్ డ్రైనేజీ ఏర్పాటు, తదితర పనులు చేపట్టి ప్రమాదాలను నివారించే చర్యలు చేపట్టాలని కోరినారు......పై మూడు ప్రతిపాదనలపైన సానుకూలంగా స్పందించి త్వరలో వీటిపై చర్యలు చేపడతామని హామీ ఇచ్చిరు.

# పి ఎమ్ ఎ జి వై పథకం కింద రూ.60 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీ గిడ్డి సత్యనారాయణ శంకుస్థాపన



పి. గన్నవరం (తెలుగు రాష్ట్రం విలేఖరి )



పి. గన్నవరం :ఉడిమూడి, నరేంద్రపురం, వై. కొత్తపల్లి గ్రామాల్లో ప్రధాన్ మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన ( పి ఎం ఎ జి వై ) పథకం కింద రూ.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు పి. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గిడ్డి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గ్రామాల్లో నాణ్యమైన సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కల్పించడంతో పాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పి. గన్నవరం నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని, ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నరేంద్రపురం గ్రామ మహిళలు ఎమ్మెల్యే శ్రీ గిడ్డి సత్యనారాయణకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో దాదాపు పదేళ్లుగా సీసీ రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. అయితే తమ సమస్యను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయించడమే కాకుండా ఈరోజు శంకుస్థాపన చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకి గ్రామ మహిళలు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సాయినాథుడిపై అభిమానం చాటుకున్న ఆత్మీయ గణం

## • సాయినాథ్ శర్మ శిష్యుడు అనుచరుడు పుల్ల హరి ఆధ్వర్యంలో గోడ వాడల అన్నదాన కార్యక్రమాలు • అంబరాన్ని తాకిన ఆత్మీయుల అభిమానం ...

అమలాపురం జూలై 29తెలుగు రాష్ట్రం ప్రతినిధి

ఆయన ఓ ఎమ్మెల్యే కాదు ఓ ఎంపీ కాదు కులం లేదు వర్గం లేదు ఓ సాధారణ వ్యక్తి మాత్రమే ఫ్యాక్షన్ ప్రాంతాలకు,కక్షలు కార్పణ్యాలు కు రాజకీయ వర్గాలకు నిలయమైన కమలాపురం నియోజకవర్గంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన వర్గాన్ని ఏర్పరచుకొని ధైర్యంగా ముందుకు వెళుతున్న విధానం నియోజకవర్గంలో ఎక్కడ చూసినా చర్చనీయాంశం. తనను నమ్మిన వారిని ఆదరించే ఆదరించే గుణం తన అనే అనుకున్న వారికోసం ఎంతవరకైనా వెళ్లగలిగే సామర్థ్యం ధైర్యం ఆయన సొంతం ఇదే నేడు ఆయన పట్ల ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న ప్రజాభిమానానికి ప్రత్యేక నిదర్శనం.ఎంపీ ఎమ్మెల్యేలతో పోటీ పడేంత ప్రజాగణాన్ని ప్రజా అభిమానాన్ని తన తన సొంత సేవ వ్యక్తిత్వంతో సంపాదించుకున్న వైనం ఎంతోమంది ప్రజా నాయకులకు



ఆదర్శనీయం కమలాపురం నియోజక వర్గం కమలాపురం మండలానికి చెందిన కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ పుట్టినరోజు వేడుకలు బుధవారం నాడు ఒక పండుగ ఆయనవాతావరణాన్ని మురిపించాయంటే ఆయన అభిమానులు ఏ స్థాయిలో ఆయన కోసం పనిచేస్తున్నారో చూసిన వారికే తెలుస్తుందన్న విషయం బహిరంగ వాస్తవం ఇందులో ఏ మాత్రం అతిశయోక్తి లేదన్నధి నిజం.ఆయన పుట్టిన రోజు సంబరాలను ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి కి చేసే విదంగా నియోజక వర్గ వ్యాప్తంగా నిర్వహించి తమ నాయకుడి ప్రత్యేకతను చాటారు.కమలాపురం నియోజకవర్గం లోని ఆరు మండలాలలో ఆయన అభిమానులు అన్నదానాలు చేయడం దేవాలయాలలో పూజలు మసీద్ దర్గాలలో,చర్చి లలో ప్రార్థనలు నిర్వహించడం ఆసుపత్రులలో రోగులకు పండ్లు బ్రెడ్ పంచిపెట్టడం వికలాంగులకు ప్రత్యేక సేవలు చేయడం విశేష సంఖ్యలొ కేకులు కట్ చేయడం నిరుపేదలకు సహాయం చేయడం వంటి సేవా కార్యక్రమాలు విశేషంగా నిర్వహించారు.

# కడప 3వ డివిజన్‌లో ముమ్మరంగా 'ఇంటింటికీ తెలుగుదేశం'

## పాల్గొన్న ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి




కడప జూలై 29 తెలుగు రాష్ట్రం ప్రతినిధి.

కడప నగరంలోని 3వ డివిజన్ శ్రీరామ్‌నగర్ (సబ్-జైలు) వద్ద 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కడప శాసనసభ్యురాలు శ్రీమతి రెడ్డెప్పగారి మాధవి మరియు టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డిముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలనలో, గత రెండేళ్లలో సాధించిన అపూర్వమైన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలు మరియు పారదర్శక పాలనా విజయాలను వారు డోర్-టు-డోర్ తిరుగుతూ ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి, నగర సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందనే భరోసాను కల్పించారు. స్థానిక ప్రజల నుండి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ పులుల దినోత్సవం..

## -సబ్ డిఎఫ్ఓ అనూష బహుమతులు ప్రధానం..



దేవీపట్నం,జూలై 29 (తెలుగు రాష్ట్రం విలేఖరి):

అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవీపట్నం మండలం ఇందుకూరుపేట,జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు రంపచోడవరం సబ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి టి. అనూష ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా సబ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి మాట్లాడుతూ. అడవుల పరిరక్షణలో, జీవావరణ సమతుల్యతను కాపాడటంలో పులులు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.అడవిలో పులులు సురక్షితంగా ఉన్నాయంటే ఆ అటవీ ప్రాంతం ఎంతో ఆరోగ్యకరంగా ఉన్నట్లేనని స్పష్టం చేశారు.ప్రతి ఒక్కరూ అడవులు, వన్యప్రాణుల రక్షణపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు.పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు ఇటువంటి పోటీలు నిర్వహించడం వల్ల పర్యావరణ పరిరక్షణపై వారిలో చైతన్యం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు,జనసేన నాయకులు కట్టుమూరు వీరబాబు,పాఠశాల ఉపాధ్యాయులు,అటవీ శాఖ అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.



తెలుగురాష్ట్రం దినపత్రిక

పోలవరం, పాడేరు, రాయలసీమ ఉభయ గోదావరి జిల్లాలు

https://epaper.teluguraastram.com

అమలాపురం
జులై 30
గురువారం 2026



# గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు.



కమలాపురం జూలై 29 తెలుగు రాష్ట్రం ప్రతినిధి

కమలాపురం కొప్పూరు వారి పల్లె లో వెలసిన శిరిడి సాయిబాబా గుడి యందు గురుపౌర్ణమి సందర్భంగా అత్యంత వైభవంగా పూజలు నిర్వహించారు గురు పౌర్ణమి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు సాయిబాబా మందిరంలో స్వామిని దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు సాయిబాబా గుడి నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూశారు మధ్యాహ్నం అన్న వితరణ కార్యక్రమం జరిగింది సాయంకాలం పురవీధుల్లో స్వామివారిని ఊరేగింపు చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు పాటు కోలాట కార్యక్రమం జరిగాయి ఆలయ ధర్మకర్త వెంకటసుబ్బారెడ్డి మరియు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు

# జీవవైవిధ్యాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత : డా భూపేష్ గుప్తా



కడప వైవీయూ జూలై 29: (తె లుగు రాష్ట్రం)

జీవవైవిధ్యాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణ ద్వా రా భవిష్యత్ తరాలకు సహజ వనరులను అందించగలమని పాండిచ్చేరి కి చెందిన బయో డైవర్సిటీ కన్సర్వేటివిస్ట్, యూని వర్సల్ ఎకో ఫౌండేషన్ వ్యవస్థా పకులు డా.ఎం. భూపేష్ గుప్తా పేర్కొన్నారు.యోగి వేమన విశ్వవిద్యాలయం, జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "జీవ వైవిధ్యం – – రెక్కల అద్భుతాలు: భారతదేశంలో పరిరక్షణ వ్యూ హాలు" అనే అంశంపై జాతీయ సదస్సు అన్నమాచార్య సేనేట్ హాల్ లో నిర్వహించారు. తొలుత ఈ సందర్భంగా ఇటీవల మృతి చెందిన వైవియూ జంతుశాస్త్ర శాఖ ప్రొఫెసర్ ఎస్. పి. వెంకట రమణ సంపాదకత్వంలో రూ పొందించిన " ఎవియన్ డైవర్సిటీ " గ్రంథాన్ని రిజిస్ట్రార్ ఆచార్య పద్మ, ప్రిన్సిపల్ టి శ్రీనివాస్, డీన్ ప్రొఫెసర్ దాము, పాండిచ్చేరి నుండి విచ్చేసిన డా. ఎం. భూ పేష్ గుప్తా, ప్రొఫెసర్ ఎం. శ్రీధర్ రెడ్డి, కార్యక్రమ సంచాలకులు, కన్వీనర్ ప్రొఫెసర్ ఎన్. వెంకట రామి రెడ్డి, జంతుశాస్త్ర విభా గాధిపతి ప్రొఫెసర్ వై. అను ప్రసన్న, ప్రొఫెసర్ వై.టి. వెంకట రమణ రెడ్డి ఆవిష్కరించారు. అలాగే సదస్సులో సమర్పించిన 67 పరిశోధన సారాంశాలతో (అబ్ స్ట్రాక్ట్) రూపొందించిన సావనీర్ను ముఖ్య అతిథి డా. ఎం. భూపేష్ గుప్తా ఆవిష్క రిం చారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పద్మ జీవవైవిధ్యం గు రించి మాట్లాడారు. రాష్ట్రం లోని వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుండి అధ్యాపకులు, పరిశోధ కులు, విద్యార్థులతో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొ న్నారు. మొత్తం 200 మందికి పైగా ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొని .తమ పరి శోధన ఫలి తాలను మౌఖిక, పోస్టర్ ప్రజెం టేషన్ల రూపంలో ప్రదర్శించారు.

# మొబైల్స్ షాప్ యజమానుల సమస్యలపై ఎమ్మెల్యే కు వినతి



కడప అర్బన్ జూలై 29: (తెలుగు రాష్ట్రం)

మొబైల్స్ షాప్ ఓనర్లు,సెల్ మెకానిక్లు ఎదురొ క్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు.. అందరికోసం సంఘాన్నిఏర్పర్చుకొ న్నామని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుల్లయ్య తెలిపారు. బుధవారం నగరంలోని రైతు బజార్ సర్కిల్ నుంచి కడప మొబైల్స్, టెక్నీషియన్స్ అసోసి యేషన్ నాయకులు, సభ్యులు పెద్ద ఎత్తున ర్యాలీగా ఎమ్మెల్యే ఇంటి వద్దచేరుకొన్నారు.ఎమ్మెల్యే మాధవి రెడ్డికి, టిడిపి రీజనల్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లా డుతూ గత అనగా 2024వ సంవత్సరం ములో మా అసోసి యేషన్ రిజి స్టర్ చేయించి గుర్తింపు తెచ్చుకున్నాం.తాము ఆంధ్ర ప్రదేశ్ మొబైల్ షాపు టెక్నిషియన్ అసోసియేషన్ కు అనుసంధానంగా పని చేస్తున్నా మని తెలిపారు వినతి పత్రం ఇచ్చిన వారిలో సంఘం ఉపాధ్యక్షుడు రెహ మాన్, వాహబ్, షఫీ ఉల్లా, భాష, నగరం చౌదరి, గణపతి, భరత్ పటేల్,మదన్ ,సురేష్ పటేల్,నరేంద్ర చౌదరి, సభ్యులు పాల్గొన్నారు

# నమ్మకంతో కూడిన వైద్యం అందించాలి

## -ఎమ్మెల్యే చినరాజప్ప

కాకినాడ, జూలై 29 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):



మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడలో బ్రాంచిలో నూతనంగా ఏర్పాటు చేసిన హై డిపెండెన్సీ యూనిట్ బుధవారం పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధునిక వైద్య సదుపాయాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్న మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యాన్ని అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో మరియు క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులకు హై డిపెండెన్సీ యూనిట్ ఎంతో ఉపయోగపడుతుందని, అత్యాధునిక పరికరాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బందితో ఈ హై డిపెండెన్సీ యూనిట్ను అందుబాటులోకి తీసుకువచ్చిన మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం హాస్పిటల్ కాకినాడ సెంటర్ హెడ్ సందీకోళ్ళ అంజిబాబు మాట్లాడుతూపెద్దాపురం నియోజకవర్గ ప్రజలతో పాటు జిల్లా వ్యాప్తంగా, అలాగే కోనసీమ జిల్లాల్లోని అనేక మంది ప్రజలకు ఆరోగ్య సమస్యలు, శస్త్రచికిత్సల అవసరాల సమయంలో తన సొంత డబ్బులతో వైద్య సహాయం అందించిన వ్యక్తి నిమ్మకాయల చినరాజప్ప అని అన్నారు. కాకినాడ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యాధునిక, నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో హై డిపెండెన్సీ యూనిట్ (హెచ్డియూ)ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందించేందుకు మెడికవర్ హాస్పిటల్స్ నిరంతరం కృషి చేస్తుందని అంజిబాబు తెలిపారు.

# దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ



టి. నర్సాపురం, జూలై 29 ( తెలుగు రాష్ట్రం ప్రతినిధి

మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని భవిత కేంద్రం నందు బుధవారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు వీల్చైర్లు, మూడుచక్రాల సైకిళ్లు, హియరింగ్ ఎయిడ్స్, టి ఎల్ ఎం కిట్లు తదితర ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి--2 శ్రీమతి ఎస్ కళ్యాణి దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీమతి ఎస్ కళ్యాణి మాట్లాడుతూ, ప్రభుత్వం దివ్యాంగ విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందించిన ఉపకరణాలు విద్యార్థుల దైనందిన జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని, వాటిని సద్వినియోగం చేసుకుని విద్యలో మరింత పురోగతి సాధించాలని సూచించారు. అలాగే మేనరికాల వివాహాలు, బాల్య వివాహాలు, వారసత్వ జన్యుపరమైన లోపాల వల్ల కూడా వికలాంగత్వం సంభవించే అవకాశాలు ఉన్నందున ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు కె రాజు మరియు జె పృథ్వీరాజ్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు భవిత కేంద్రంలో అందిస్తున్న ప్రత్యేక విద్య, శిక్షణ, థెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వం దివ్యాంగ విద్యార్థుల కోసం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని వినియోగించుకుని విద్యా, వ్యక్తిగత అభివృద్ధి సాధించాలని విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు (సిక్కిగారు )ప్రత్యేక ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సమగ్ర శిక్ష సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

# పంటలు బీమా, ఈ-క్రాప్ పై రైతులకు అవగాహన..



రంపచోదవరం/రాజవొమ్మంగి, జూలై 29(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):

పోలవరం జిల్లా,రాజవొమ్మంగి మండలం మర్రిపాలెం,అమీనాబాద్ గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు పంటల బీమా,ఈ- క్రాప్ బుకింగ్, ఎరువులు లభ్యతపై అవగాహన కల్పించారు. వరి, పత్తి పంటలకు గడువులోగా బీమా చేయించుకోవాలని అన్ని పంటలకు ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరి అని సూచించారు. జడ్డంగి అర్ఎస్ కే,రాజవొమ్మంగి సొసైటీలో యూరియా సహా ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గట్టి మాణిక్యం,ఏఈవో భవానీ, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది కాసులమ్మ పాల్గొన్నారు.

# గురు పూర్ణిమ సందర్భంగా సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



మచిలీపట్నం, జూలై 29 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి)

గురు పూర్ణిమ సందర్భంగా సంతాన వేణుగోపాలస్వామి సర్కిలపేట ఆలయములో విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా వారి ఆధ్వర్యంలో జరిగిన భజన కార్యక్రమం లో గురు పూర్ణిమ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సుమారు 25 మంది పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో లక్కీ డిప్ విజేత రజనికి విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు డాక్టర్ బూరగడ్డ శ్రీనాథ్ బహుకరించిన నూతన వస్త్రాలు అంద జేశారు. ఆలయ ధర్మకర్తలు జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం సూచనల మేరకు అయ్యప్ప కార్యక్రమాలు నిర్వహించారు.

# ఎన్ ఎస్ ఆర్ కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం

## -సీఎం చంద్రబాబుతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం - టిడిపి నాయకులు కప్పల మునుస్వామి



నాయుడుపేట జూలై 29 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి)

ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని టిడిపి నేత కప్పల మునుస్వామి తెలియజేశారు. బుధవారం నాయుడుపేట పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమంలో భాగంగా ఇంటింట ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నేత కప్పల మునిస్వామి స్థానిక నాయకులతో కలిసి ఎన్ఎస్ఆర్ కాలనీలో పర్యటించారు. రెండేళ్లు కూటమి ప్రభుత్వ పాలనలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ప్రోత్సాహంతో కూటమిపార్టీ నాయకుల సహకారంతో కోట్ల రూపాయలతో నియోజవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలియజేశారు. అలాగే అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. వైద్యవృత్తిలో ఉంటూ రాజకీయ రంగ ప్రవేశం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగిస్తూ ప్రజల మననలు అందుకుంటున్నారని తెలిపారు. ప్రజలు తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించి జరగనున్న స్థానిక ఎన్నికల్లో విజయం చేకూర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జడ వెంకటేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాముకు పటిష్ట భద్రత

## - కలెక్టర్ హరేంధిర ప్రసాద్

కాకినాడ, జూలై 29(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):



కాకినాడ కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు. రెవెన్యూ, పోలీసు, ఎన్నికల అధికారులతో కలిసి గోదాములో భద్రతా ఏర్పాట్లు, ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతా చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెలా రెవెన్యూ, పోలీసు, ఎన్నికల శాఖల అధికారులు సంయుక్తంగా గోదామును తనిఖీ చేస్తారని తెలిపారు. అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు, వీవీప్యాట్ల తనిఖీ నిర్వహించి, నివేదికను భారత ఎన్నికల సంఘానికి పంపాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా రెవెన్యూ అధికారి టి తిప్పే నాయక్, కాకినాడ అర్బన్ తహసీల్దార్ వి జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం జగన్నాథం తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కుల ర్యాలీలకు 'నో' ...ప్రభుత్వ కార్యక్రమాలకు 'గో"

## -భోగాపురం ఎయిర్పోర్టు కార్యక్రమానికి గిరిజన విద్యార్థుల తరలింపుపై జిల్లా కలెక్టర్ను ప్రశ్నించిన గిరిజన విద్యార్థి సంఘం

అనంతగిరి: జూలై29 (తెలుగు రాష్ట్రం విలేఖరి)



ఆదివాసి ప్రాంతాల్లో రాజ్యాంగబద్ధమైన హక్కులు, గిరిజన చట్టాల అమలు, విద్య, ఆరోగ్యం, భూమి హక్కులు, 1/70 చట్టం, పీసా చట్టం తదితర ప్రజా సమస్యలపై శాంతియుతంగా ర్యాలీలు, ధర్నాలు నిర్వహించేందుకు పోలీసు శాఖ అనుమతులు నిరాకరిస్తోందని గిరిజన విద్యారి సంఘం నాయకులు చంటిబాబు,బాబ్జి,మాధవరావు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మైదాన ప్రాంతంలో నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాలకు,ముఖ్యంగా భోగాపురం ఎయిర్పోర్టు ప్రారంభోత్సవానికి వేలాది మంది ఆదివాసి విద్యార్థులను తరలించడం ఏ చట్టం,ఏ నిబంధన ప్రకారం జరిగిందో జిల్లా కలెక్టర్ ప్రజలకు వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఛ) ప్రతి పౌరుడికి భావ ప్రకటనా స్వేచ్ఛను, ఆర్టికల్ 19(1)(ఎ) శాంతియుతంగా సమావేశాలు,ర్యాలీలు నిర్వహించే హక్కును కల్పిస్తుందని వారు గుర్తు చేశారు. ఈ హక్కులను వినియోగించుకునే సందర్భంలో అనుమతులు నిరాకరించడం, మరోవైపు ప్రభుత్వ కార్యక్రమాలకు విద్యార్థులను పెద్ద సంఖ్యలో తరలించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా ఆర్టికల్ 14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానులని, ఒకే పరిస్థితిలో రెండు రకాల ప్రమాణాలు పాటించడం సమానత్వ సూత్రానికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. ఆర్టికల్ 21 ప్రకారం గౌరవప్రదమైన జీవనం, ప్రజాస్వామ్యబద్ధంగా తమ సమస్యలను వ్యక్తం చేసే హక్కు ప్రతి పౌరుడికి ఉందని తెలిపారు. భోగాపురం ఎయిర్పోర్టుకు ఆదివాసి ప్రాంత విద్యార్థులకు ప్రత్యక్ష సంబంధం ఏమిటి? ఆ కార్యక్రమానికి వారిని తీసుకెళ్లడం ద్వారా వారికి కలిగే ప్రయోజనం ఏమిటి? అనే ప్రశ్నలకు జిల్లా యంత్రాంగం సమాధానం చెప్పాలని కోరారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లేదా ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొనే ప్రభుత్వ కార్యక్రమాలకు ఆదివాసి విద్యార్థులను తీసుకెళ్లేందుకు అనుమతులు ఉంటే, అదే విద్యార్థులు తమ రాజ్యాంగబద్ధమైన హక్కుల కోసం శాంతియుతంగా నిర్వహించే ర్యాలీలు, ధర్నాలకు ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఆదివాసి విద్యార్థులను ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనేవారిగా మాత్రమే కాకుండా, వారి సమస్యలను పరిష్కరించే బాధ్యతను కూడా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం గుర్తించాలని వారు కోరారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్, పోలీసు శాఖ స్పష్టమైన వివరణ ఇవ్వడంతో పాటు, ఆదివాసి విద్యార్థుల రాజ్యాంగ హక్కులను గౌరవిస్తూ శాంతియుత ప్రజాస్వామ్య కార్యక్రమాలకు చట్టబద్ధంగా అనుమతులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# అద్వానంగా ఆర్.టి పురం ఎన్ఆర్ఈజీఎస్ రోడ్డు నిర్మాణ పనులు...

## -ఆరాకోర రోడ్డుపనులు చేసి చేతులు దులుపుకున్న గుత్తేదారుడు- సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకపోవడమే దీనికి కారణం - అధికారులు గుత్తేదారుడు తో చేతులు కలిపారని గ్రామస్థుల అనుమానాలు -రోడ్డు పనులు పూర్తి చేసి మా రోడ్డుకు మోక్షం కలిగించలని గ్రామస్తులు డిమాండ్

అనంతగిరి: జూలై30 (తెలుగు రాష్ట్రం విలేఖరి)



అనంతగిరి మండలం రొంపల్లి పంచాయతీకి చెందిన జీడిపాలెం గ్రామం నుండి ఆర్.టి పురం గ్రామానికి ఎన్ ఆర్ ఈ జీ ఎస్ ( కాంపినెట్ ) నిధులు నుండి రూ. 2.50 లక్షలతో రోడ్డు పనులు గుత్తేదారుడు తో ప్రారంభించి సంవత్సరకాలం దాటిన రోడ్డు పనులు పూర్తి కాలేదని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పనులు ప్రారంభించి నేటికీ సంబంధిత గుత్తేదారుడు రోడ్డు పనులు పూర్తిగా చేయకపోవడంతో సంబంధించిన అధికారులు గుత్తేదారుడుతో కుమ్మక్కయ్యారేమోనని పలు అనుమానాలు వస్తున్నాయని గ్రామస్తులు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు పనులు అసంపూర్తిగా పనులు చేసి వదిలేయడంతో వేసిన మెటల్ చల్లా చెదురై ఉండడంతో పాటు ఎక్కడబడితే అక్కడ కాలవలుగా ఉండడంతో ఈ వర్షాకాలంలో వాహనాదారులకు పాదసారుదులకు, ప్రయాణికులకు రోడ్డు ఎక్కడబడితే అక్కడ గోతులు గోతులుగా ఏర్పడి బురదమయం అవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా గ్రామానికి ఇదే ప్రధాన రహదారి కావడంతో గ్రామస్తులు నిత్యవసర వస్తువులు తెచ్చుకోవడానికి,అనారోగ్య పరిస్థితులు సంభవించినప్పుడు గాని,గర్భిణీ స్త్రీలు డెలివరీ సమయంలో తీసుకు వెళ్లడానికి గాని ఈ రహదారే మాకు ప్రధానమని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని పర్యవేక్షణ చేసి గుత్తేదారుడుతో రోడ్డు పనులు ప్రారంభించి రోడ్డుపని పూర్తి చేయించి మా గ్రామానికి రోడ్డు సౌకర్యం మోక్షం కలిగిస్తారని మా గ్రామ ప్రజలు కోరుచున్నాము. రోడ్డు పనులు ప్రారంభం లేనీయడల గ్రామస్థులతో కలిపి(పీజీఆర్) స్పందన కార్యక్రమంలో కలెక్టర్ వారికీ పిర్యాదు చేస్తామని ఆ గ్రామానికి చెందిన తెదేపా నాయకులు కోసూరు రవి తెలిపారు.

# శాకంబరిగా రావులమ్మ దర్శనం

ఆలమూరు, జూలై29 (తెలుగు రాష్ట్రం విలేకరి)



ఆషాడ శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఆలమూరు గ్రామదేవత రావులమ్మ అమ్మవారు శాకంబరి అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారి ప్రధాన ఆలయం నిర్మాణంలో ఉన్నందున బాలాలయంలో ఉన్న అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలతో నయన మనోహరంగా అలంకరించారు. కరువు కాటకాల నివారిణి శాకంబరి రూపంలో రావులమ్మ భక్తులను అనుగ్రహించింది. గ్రామంలోని మహిళలంతా ప్రముఖ పారిశ్రామికవేత్తలు వంటిపల్లి పాపారావు, వంటిపల్లి విశ్వనాథం, సొసైటీ చైర్మన్ వంటిపల్లి సతీష్, ఈదల నల్ల బాబు, అనసూరి గోవిందరాజు తదితరుల ఆధ్వర్యంలో ఊరేగింపుగా వివిధ రకాల స్వీట్లు, పసుపు, కుంకుమ, చలిమిడి, వడపప్పు, పానకం, ఫల పుష్పాలతో చీర, సారె సమర్పించారు. మేళ తాళాల మధ్య గ్రామమంతా ఊరేగింపు నిర్వహించి అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి ఆలయ అర్చకులు వేదుల లక్ష్మణ శర్మ తదితరుల ఆధ్వర్యంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి సారె సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పోలవరం, పాడేరు, రాయలసీమ ఉభయ గోదావరి జిల్లాలు

https://epaper.teluguraastram.com

తెలుగురాష్ట్రం దినపత్రిక

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చింతలపూడి సమర్థవంతంగా అమలు చేయడానికి అధికారులు సహకరించాలి.




**జూలై 29 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** కలెక్టరేట్లో జరిగిన 20 అంశాల పథకం సమీక్ష సమావేశంలోఎమ్మెల్యే రోషన్ కుమార్ .కేంద్రం ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలను చింతలపూడి నియోజకవర్గంలో సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా యంత్రాంగం కూడా సహకరించాలని శాసనసభ్యులు రోషన్ కుమార్ కోరారు. ఆరోగ్య సంబంధమైన పథకాల అమలు విషయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అధికంగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు అందుకు డి ఎం. హెచ్ ఓ మరియు డి సి హెచ్ ఎస్ , వైద్యాధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. పాఠశాల విద్యార్థులకు ఆర్బిఎస్కె కార్యక్రమం ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి అందుకు సంబంధించిన పొందుపరిచిన హెల్త్ కార్డులను మెగా పేటీఎం లలో పంపిణీ చేయాలని సూచించారు అమృత్ పథకం ద్వారా చింతలపూడి, జంగారెడ్డిగూడెం పట్టణాల్లో త్రాగునీరు అందించే కార్యక్రమం కొనసాగుతున్నట్టు ఎమ్మెల్యే రోషన్ కుమార్ పేర్కొన్నారు

## ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు.....



**ఏలూరు జిల్లా న్యూస్, తెలుగు రాష్ట్రం ప్రతినిధి,29,** ఈనెల 23వ తేదీన ఏలూరు సర్వజన ఆసుపత్రిలో నవజాత శిశువు మృతిపై విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి బాధిత కుటుంబ సభ్యులకు చెప్పారు. స్థానిక ఏలూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో బుధవారం ఉదయం రాష్ట్ర వైద్య విద్యా శాఖ డైరెక్టర్ డా. విష్ణువర్ధన్ తో కలిసి ఇటీవల మృతిచెందిన నవజాత శిశువు కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ కలిసి వివరాలను అడిగి తెలుసుకుని, వారిని ఓదార్చారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ శిశువు మరణించిందని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, రాష్ట్ర వైద్య విద్యా శాఖ డైరెక్టర్ డా. విష్ణువర్ధన్ లకు బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ కేసు షీట్లు, రికార్డులు పరిశీలించి, శిశువు మరణంపై సమగ్ర విచారణ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పేషంట్లకు అందుతున్న సేవలు, సౌకర్యాలను కలెక్టర్ వెట్రిసెల్వి, డైరెక్టర్ డా. విష్ణువర్ధన్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోస్ట్ ఆపరేటివ్ వార్డ్ లో సౌకర్యాలను పరిశీలించారు. అక్కడి రోగులను కలిసి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రిలో సిసి కెమెరాలు పనిచేయకపోవడం, బెడ్ షీట్లు మురికిగా, చిరిగి ఉండడంతో సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓపి, ఐపి కౌంటర్ల వద్ద రోగులు ఎక్కువ సేపు వేచిఉండకుండా త్వరితగతిన నమోదు చేసేలా చూడాలన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, వివిధ వైద్య విభాగాలకు చెందిన హెచ్ఓడి లు ఓపి సమయంలో రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. పోస్ట్ ఆపరేటివ్ వార్డ్ లో వైద్య చికిత్స యంత్రాలను సిఎస్ ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులు ద్వారా సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలందించడం ద్వారా ప్రజల సంతృప్తి స్థాయి ని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ డా. విష్ణువర్ధన్ కు కలెక్టర్ సూచించారు.రాష్ట్ర వైద్య విద్యా శాఖ డైరెక్టర్ డా. విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఏలూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఇటీవల మృతిచెందిన నవజాత శిశువు మృతిపై విచారణ చేపడుతున్నామని, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి డా. అనిల్ ను విచారణ అధికారిగా నియమించి, నివేదిక వచ్చిన వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏలూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఓపి , ఐపి నమోదు రెండింతలు అయిందన్నారు. అదేవిధంగా శస్త్రచికిత్సలు కూడా మూడు నుండి నాలుగు రెట్లు పెరిగాయని, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలపై ప్రజలకు పెరుగుతున్న ఆదరణకు ఇది నిదర్శనమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. శిశువు మృతి ఒక దురదృష్ట సంఘటన అని, విచారణలో వైద్యుల నిర్లక్ష్యం అని తేలితే తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సేవలలో లోపాలు, వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వంటి వాటిని తన ఫోన్ 9849902961 నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శ్యామల, డా శశిధర్, డా. రామయ్య, వివిధ విభాగాల డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట, జూలై 29 (తెలుగురాష్ట్రం విలేకరి):** గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని జగ్గయ్యపేట మండలం, బలుసుపాడు గ్రామంలోని గురుధామ్‌లో శివశ్రీ గంటేల వెంకటరమణ గురువు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య, వారి కుమారుడు శ్రీరాం కృష్ణ పవన్ తో కలిసి గురువుని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. గురుపౌర్ణమి సందర్భంగా గురువుల సేవలను స్మరించుకోవడం భారతీయ సంస్కృతిలో అత్యంత విశిష్టమైన సంప్రదాయమని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పేర్కొన్నారు. సమాజానికి మార్గదర్శకులైన గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

## ఘనంగా గురుపౌర్ణమి మహోత్సవాలు



**కోరుకొండ జూలై 29 ( తెలుగు రాష్ట్రం విలేఖరి)** మండలంలో గురుపౌర్ణమి మహోత్సవాలను పురస్కరించుకొని సాయిబాబా ఆలయాల్లో పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. బుధవారం ఆషాడమాస గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా తెల్లవారుజాము నుండి బాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పెట్రోల్ బంక్ వద్ద ఉన్న సాయిబాబా ఆలయం, కోరుకొండ శిరిడి నగర్ ఆలయం, బూరుగుపూడి తదితర గ్రామాల్లో బాబావారికి పంచామృత అభిషేకాలు, వివిధ ఫలపుష్పాలతో బాబా వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దాతల సహాయ సహకారాలతో భక్తులకు పెద్ద ఎత్తున అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీసభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల విశ్వాసమే ప్రభుత్వానికి ఆశీస్సులు

- ప్రతి కుటుంబానికి సంక్షేమం
- అభివృద్ధి భరోసా-రెండేళ్ల పాలనపై ప్రజల్లో పెరిగిన విశ్వాసం
- ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ విజయాలను వివరించిన మంత్రి సుభాష్





**రామచంద్రపురం, జూలై 29 ( తెలుగు రాష్ట్రం ప్రతినిధి )** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేసే లక్ష్యంతో చేపట్టిన ప్రత్యేక ఇంటింటి ప్రచార కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని 1, 2,7, 28 వార్డుల్లో మంత్రి సుభాష్ కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని, గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ నిర్ణయాల గురించి వివరించారు. ప్రభుత్వ సేవలు, పథకాల ద్వారా ప్రజలకు కలిగిన ప్రయోజనాలను తెలియజేస్తూ ప్రజల అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టిందని విమర్శించారు. అయితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోజుకు 18 గంటల పాటు కష్టపడి రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందని, ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ సంక్షేమం –అభివృద్ధిని సమన్వయం చేస్తోందని మంత్రి అన్నారు. మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ “వన్ ఫ్యామిలీ -- వన్ ఎంటర్‌ప్రెన్యూర్” కార్యక్రమం ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే చర్యలు చేపడుతున్నామని చెప్పారు. భావితరాల భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, అందుకే పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకువచ్చి నిరుద్యోగ నిర్మూలనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ యువతకు మెరుగైన అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించడంతో పాటు, వారి సమస్యలు, అవసరాలు, సూచనలను నేరుగా తెలుసుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ 45 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా చేయడంతో పాటు, ప్రభుత్వం –ప్రజల మధ్య ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసమే ప్రభుత్వానికి అతిపెద్ద బలం అని, అదే స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉండవిల్లి శివ, గరికపాటి సూర్యనారాయణ, దంగేటి గౌరీ శంకర్, కట్టా నాగేశ్వరరావు, మేడిశెట్టి సూర్యనారాయణ, కడియాల రాఘవన్, పదం మూర్తి, నారపురెడ్డి బలరాం, అల్లం శ్రీనివాస్, ఏసుదాసు, దిగుమతి వీరబాబు, వాసంశెట్టి చంద్రశేఖర్, గడి గోవిందు, కుడుపూడి ఫణి తేజ, పొణకల చంటి, గుబ్బల వెంకటరమణ, రెడ్డి సురేష్, ఉర్రెంకల మంగతాయారు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా వార్డుల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ముసురుమిల్లి ఆశ్రమ పాఠశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

- విద్యతో పాటు ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని అధికారులకు సూచన..




**రంపచోడవరం,జూలై 29(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** పోలవరం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల చదువుతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ కె.దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంకాలం రంపచోడవరం మండలం ముసురుమిల్లి బాలురు ఆశ్రమ పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు.ముందుగా ఈ ఆశ్రమ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నది,ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది, ఎంతమంది ఇతర సిబ్బంది ఉన్నది ఆరా తీశారు. ఈ సీజన్లో విద్యార్థులకు ఎవరికైనా అనారోగ్యంగా ఉన్న వెంటనే ఆసుపత్రికి తీసుకొని వెళ్లి వైద్యం చేయించాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఈనెల 30వ తారీకు అనగా గురువారం రంపచోడవరం మండలం ముసురుమిల్లి గిరిజన సంక్షేమ శాఖ బాలురు ఆశ్రమ పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం 2.0 కార్యక్రమం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన ఆర్ బి ఎస్ కే 2.0 కార్యక్రమాన్ని ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవానికి మంత్రి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభోత్సవం చేస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా 0 నుండి 18 సంవత్సరాల వయసుగల బాల బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, పుట్టుకతో వచ్చే లోపాలను,వ్యాధులు, పోషక ఆహార లోపాలు,మానసిక ఆరోగ్య సమస్యలు మరియు ఇతర అసంక్రమణ వ్యాధులను ముందుగా గుర్తించి అవసరమైన చికిత్స అందించడమే ఆర్ బి ఎస్.కె 2.0 కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పక్కాగా చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట స్టేట్ ప్రోగ్రాం అధికారి ఆన్ హెచ్ ఏం డాక్టర్ ఎల్. విజయ లక్ష్మి,డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పి.సరిత,ఐసీడి ఎస్ పిడి కే.ఉమా,గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి దేవదానం,డాక్టర్లు నీలిమ,కెవిన్, ఎన్ హెచ్ ఏం స్టేట్ టీం,ప్రధానోపాధ్యాయులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ భగవంతుడి సేవ చేయాలి

- గురు పౌర్ణమి మహోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం ; జూలై 29 ( తెలుగు రాష్ట్రం ప్రతినిధి)** మానసిక ఒత్తిడిని దూరంచేసి ప్రశాంతతనిచ్చేది ఆధ్యాత్మిక చింతన అని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) స్పష్టం చేశారు బుధవారం గురు పౌర్ణమి సందర్భంగా 36వ వార్డు బైపాస్ రోడ్డులోని శ్రీషిరిడి సాయిబాబా రథ మందిరంలో గురు పౌర్ణమి మహోత్సవాలను ఎమ్మెల్యే అంజిబాబు పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ముందుగా బాబావారికి పంచామృతాలతో అభిషేకాలు, లక్ష్మీ గణపతి హోమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భగవంతుడి సేవ చేయాలని, తద్వారా మోక్షం లభిస్తుందని బాబావారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. శ్రీషిరిడి సాయిబాబా రథ మందిర ఉత్సవ కమిటీ అధ్యక్షులు చల్లా రాము మాట్లాడుతూ ఆగస్టు 6న అన్న సమారాధన జరుగుతుందని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు బాబావారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఏపిఐఐసి డైరెక్టర్ చెనమల్ల చంద్రశేఖర్, ఎఎంసి వైస్ చైర్మన్ బండి రమేష్ కుమార్, ఆయా దేవస్థానాల చైర్మన్లు బొండాడ నాగ భూషణం, చింతలపాటి బంగార్రాజు, దారపురెడ్డి త్రివిక్రమ్, వబిలిశెట్టి రామకృష్ణ, పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ, చెరుకువాడ రంగసాయి, యాసా అనిల్, కొప్పినిడి బాబీ, చిరుకూరి రామకృష్ణ చౌదరి, యడ్లపల్లి రాంబాబు, బొంతు శ్రీను, సుంకర దాసు, గంటా శివకుమార్, జి పండు, జి ప్రసాద్, రెడ్డి సత్తిబాబు, కొప్పినిడి శ్రీనివాస్, మహిళ భక్తులు పాల్గొన్నారు. సుంకర పద్దయ్య వీధిలోని సింహాద్రి అప్పన్న దేవాలయంలోని సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి మహోత్సవాలను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ముందుగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో సుమారు 54 మంది మహిళా భక్తులు సాయి వ్రత పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అలయ కమిటీ సభ్యులు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.



# 10వ రోజుకి చేరిన దత్తవేజు లేకర్లు పెన్ డౌన్

- మా సమస్యలు పరిష్కరించాలన్న లేఖర్లు

**మొగల్తూరు జూలై 29,(తెలుగు రాష్ట్రం విలేఖరి):** మండల కేంద్రమైన మొగల్తూరు సభ రిజిస్ట్రార్ కార్యాలయంనందు పదవ రోజుకి చేరిన పెన్డౌన్ కార్యక్రమం దత్తవేజు లేకర్ల ప్రభుత్వం తమకు విరుద్ధంగా విడుదల చేసిన 369 రద్దు చేయాలని దస్తావేజు లేకర్లు నిరసన 10వ రోజుకి చేరింది. లేఖర్ల



సంఘం అధ్యక్షుడు కొల్లాటి వెంకటేశ్వరరావు, శీలబోయిన సత్యనారాయణ, కడలి చంద్రశేఖర్, పులపర్తి వెంకటేశ్వరరావు, కడలి త్రిమూర్తులు, ముక్కు రాజబాబు, పట్టపు రాము, ఆదూరి సత్యనారాయణ, గుండు నాగేంద్ర, మోకా హేమ్స్, చిట్టిబోయిన శైలజ, వాసర్ల రవి, కడలి రాజశేఖర్, పులపర్తి నాగేశ్వరరావు, బొక్కా ఎడుకొండలు పాల్గొని నిరసన తెలిపారు.

# తెలుగురాష్ట్రం దినపత్రిక

**పోలవరం, పాడేరు, రాయలసీమ ఉభయ గోదావరి జిల్లాలు**

https://epaper.teluguraastram.com

అమలాపురం
జులై 30
గురువారం 2026




## ఎన్ ఎస్ ఆర్ కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం -సీఎం చంద్రబాబుతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం - టిడిపి నాయకులు కప్పల మునుస్వామి



**నాయుడుపేట జూలై 29 (మీ వార్త ప్రతినిధి)**

ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని టిడిపి నేత కప్పల మునుస్వామి తెలియజేశారు. బుధవారం నాయుడుపేట పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమంలో భాగంగా ఇంటింట ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నేత కప్పల మునిస్వామి స్థానిక నాయకులతో కలిసి ఎన్ఎస్ఆర్ కాలనీలో పర్యటించారు. రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ప్రోత్సాహంతో కూటమిపార్టీ నాయకుల సహకారంతో కోట్ల రూపాయలతో నియోజవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలియజేశారు. అలాగే అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. వైద్యవృత్తిలో ఉంటూ రాజకీయ రంగ ప్రవేశం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగిస్తూ ప్రజల మననలు అందుకుంటున్నారని తెలిపారు. ప్రజలు తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించి జరగనున్న స్థానిక ఎన్నికల్లో విజయం చేకూర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జడ వెంకటేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రామన్నపాలెంలో శ్రీ షిరిడి సాయిబాబా వారిని దర్శించుకుని -తెలుగుదేశం నాయకులు, మరియు భక్తులు

**మొగల్తూరు జూలై 29, (తెలుగు రాష్ట్రం విలేఖరి):**

మొగల్తూరు మండలం రామన్నపాలెంలో శ్రీ శ్రీ శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో బుధవారం గురు పౌర్ణమి సందర్భంగా బాబా వారి ఆలయంలో, ఆలయం నిర్వాహకులు బొక్క సత్యనారాయణ శ్రీమతి లక్ష్మి, బొక్క శీను శ్రీమతి సరోజన, బొక్క పెద్ద శీను శ్రీమతి పద్మ వారి ఆధ్వర్యంలో బాబావారికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు లలిత సహస్రనామ పారాయణం పఠనం చేశారు. బాబా వారికి ప్రత్యేక హారతులు ఇచ్చారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని బాబా నామస్మరణ చేశారు. ఆలయములో ఏర్పాటు చేసిన పసలదీవి కనకదుర్గమ్మ భజన ఆర్గనైజర్ ఏడుకొండలు భజన సమాజం భక్తి గీతాలను భక్తులను ఆకట్టుకున్నాయి. మరియు బాబావారిని దర్శించుకున్న తెలుగుదేశం



నాయకులు మండల అధ్యక్షుడు మరియు మాజీ జెడ్పిటిసి గుబ్బల నాగరాజు, మొగల్తూరు మాజీ సర్పంచ్ మామిడి శెట్టి సత్యనారాయణ, కుక్కల వాసు, మరియు గ్రామము నుండి పరిసర ప్రాంతాల్లో నుండి అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనంతరం పవిత్ర బాబ వారి ఆలయంలో ఏర్పాటుచేసిన అన్న సమారాధనలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయం కమిటీ సభ్యులు బొక్క పెద్ద వెంకట సూర్య సత్యనారాయణ , మల్లేశ్వరరావు, హరికృష్ణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, రామ వరప్రసాద్, లక్ష్మణ కుమార్, దొంగ వెంకట్రావు, పెద్దరాజ్, సత్యనారాయణ, దిలీప్ భక్తులకు ఇబ్బంది కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు

## నేడు జిల్లాలో పర్యటించనున్న ఆరోగ్య శాఖ మంత్రి...

**రంపచోడవరం,జూలై 30(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ,వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం పోలవరం జిల్లా రంపచోడవరం నియోజక వర్గంలోని బోర్నగూడెం, గంగవరం ప్రాంతాల్లో పర్యటించనున్నట్లు జిల్లా యంత్రాంగం ఒక ప్రకటనలో తెలిపారు.ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉదయం 6 గంటలకు భోగపురం నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి ఉదయం 10 గంటలకు బోర్నగూడెం చేరుకుంటారు. అనంతరం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు రంపచోడవరం మండలం బోర్నగూడెంలోని ముసురుమిల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నిర్వహించే అర్ బీ ఎస్ కే 2.0 స్క్రీనింగ్ కార్యక్రమంలో పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు, ముందస్తు గుర్తింపు, వైద్య సేవల అందుబాటు వంటి అంశాలను సమీక్షించనున్నారు.మధ్యాహ్నం 1 గంట నుండి 1.30 గంటల వరకు సమయం రిజర్వ్‌గా ఉండి అనంతరం మధ్యాహ్నం 1.45 గంటలకు బోర్నగూడెం నుండి బయలుదేరి 2.15 గంటలకు గంగవరం చేరుకుంటారు.గంగవరం పాత గంగవరం వీధిలో మధ్యాహ్నం 2.15 గంటల నుండి 2.30 గంటల వరకు స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు.

## నేడు కుందుర్పి మండలంలో ఇంటింటికి టీడీపీ...

**గ్రామీణ విద్యార్థులకు ఎమ్మెల్యే అమిలినేని కానుక సైకిళ్ల పంపిణీ!**

**వడ్డెపాళ్యం, మలయనూరు, నిజవల్లి గ్రామాల్లో కార్యక్రమం!**

**హాజరుకావాలని టీడీపీ శ్రేణులకు విజ్ఞప్తి!**

**కుందుర్పి జులై 29 తెలుగు రాష్ట్రం విలేఖరి**

తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు, కుందుర్పి మండలంలో కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో, ఇంటింటికి టీడీపీ కార్యక్రమం జరుగుతుంది.ఇందులో భాగంగా, వడ్డెపాళ్యం గ్రామంలో ఉదయం 9 గంటలకు, జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదువుతున్న 9, 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పార్టీలకు అతీతంగా సైకిళ్లు పంపిణీ చేస్తారు. అనంతరం వడ్డెపాళ్యం గ్రామంలో ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో పాల్గొంటారు.అదేవిధంగా, మధ్యాహ్నం 12 గంటలకు, మలయనూరు హై స్కూల్ లో సైకిళ్లు విద్యార్థులకు అందజేస్తారు. తరువాత, ప్రజల వద్దకు వెళ్లి ఎన్ డి ఏ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తారు.చివరిగా నిజవల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధ్యాహ్నం 3గంటలకు, విద్యార్థులకు సైకిళ్లు కానుకగా అందిస్తారు.లిమండలంలోని వివిధ హోదాల్లో వున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు పైన తెలిపిన కార్యక్రమాల్లో తప్పకుండా హాజరుకావాలని కుందుర్పి మండల టిడిపి అధ్యక్షులు ధనంజయ తెలిపారు.

## విద్యార్థులను ప్రోత్సహించేందుకు కానుకగా సైకిల్ అందిస్తున్నాం..ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం జులై 29 తెలుగు రాష్ట్రం విలేకరి**







ముదిగల్లు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలవిద్యార్థులను విద్యకు ప్రాధాన్యత ఇచ్చేలా వారికి మరింత ప్రోత్సాహం అందించడం కోసం గ్రామీణ ప్రాంత విద్యార్థులు 9,10, ఇంటర్ విద్యార్థులకు కానుకగా సైకిళ్లు అందిస్తున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.. రెండవ రోజు గ్రామీణ విద్యార్థులకు ప్రోత్సాహక కానుకగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అందిస్తున్న సైకిళ్ల పంపిణీ మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించగా టీడీపీ సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున, కరణం రామ్మోహన్ చౌదరి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కర్లకుంట రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు బీకే గోవిందప్ప, తలారి సోము, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాస రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు మాదినేని మురళి, పార్లమెంట్ కార్యదర్శి షామీర్, సింగిల్ విండో చైర్మన్ మల్లిపల్లి నారాయణ, ఊటంకి రామాంజనేయులు, మండల, స్థానిక టీడీపీ నాయకులు ఎమ్ ఈ ఓలు విజయకుమారి, బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంతో కలసితో కలసి పాల్గొని సైకిళ్లు విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో అందరికి అమ్మవడి అని చెప్పి తీరా అందించే సమయానికి ఒక్క ఇంట్లో ఒక్కరికే ఇచ్చి వారి చదువులను తుంగలో తొక్కాడన్నారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు తల్లిదండ్రుల బాధలు తెలుసుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంట్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్ చదివే విద్యార్థులు ఎంతమంది ఉంటే అందరికి తల్లికివందనం అందిస్తామని హామీ ఇచ్చి నేడు ప్రతి తల్లి ఖాతాకు జమ చేసి నిబద్ధత చాటుకున్నారని తెలిపారు..అంతే కాకుండా గతంలో విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేసి ఉపాధ్యాయులను బ్రాంది షాపుల వద్ద ఉంచారని అన్నారు..ప్రతి విద్యార్థి భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని, వారికి అనవసరపు పనులకు కేటాయించకుండా చదువుకునేందుకు ఎక్కువ సమయం కేటాయించి వారి బంగారు భవిష్యత్తుకు బాసటగా నిలవాలన్నారు..రెండు నెలల్లో విద్యార్థులకు ఆదుకునేందుకు వీలుగా గ్రౌండ్ ను మట్టి తోలించి చదును చేస్తామని హామీ ఇచ్చారు..

## ప్రజలను తప్పుదోవ పట్టించడం మానండి

**- మాజీ మంత్రి పేర్ని నానిపై విరుచుకుపడ్డ చైర్మన్ డా గంటా త్రిమూర్తులు**

**భీమవరం/మొగల్తూరు జూలై 29(తెలుగు రాష్ట్రం విలేఖరి):**



మాజీ మంత్రి పేర్ని నాని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, రాజకీయ హద్దులు తెలుసుకుని మాట్లాడితే మంచిదని రాష్ట్ర కృష్ణ బలిజ, పూసల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా గంటా త్రిమూర్తులు వైసీపీ నేత పేర్ని నానిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. చట్టసభలకు, అసెంబ్లీకి రావడానికే భయపడి ఇంట్లో దాక్కునే వైసీపీ అధినేత జగన్ కు మా నాయకుడు చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. చట్టసభల్లో గానీ, ప్రజాక్షేత్రంలో గానీ ముఖాముఖి చర్చకు ఎప్పుడూ సిద్ధంగా ఉండేది మంత్రి నారా లోకేష్ నేనని, దమ్ముంటే ముందు మీ అధినేత జగన్ ను అసెంబ్లీకి రావాలని చెప్పే ధైర్యం చేయాలని పేర్ని నానికి సవాల్ విసిరారు. చర్చలకు సిద్ధమని చెప్పే ముందు మీ నాయకుడిని సభకు హాజరయ్యేలా చేయాలని సూచించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క నిరుద్యోగికి కూడా ఉద్యోగం ఇవ్వకుండా యువత భవిష్యత్తును నాశనం చేశారని మండిపడ్డారు. ఇప్పుడు పనిపాట లేక గంజాయి బ్యాచ్లు, బ్లేడ్ బ్యాచ్లతో ధర్నాలు, ర్యాలీలు నిర్వహించడం సిగ్గుచేటు కాదా అని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వంలో మంత్రులను రబ్బర్ స్టాంపులుగా మార్చి, సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలతో సచివాలయాన్ని నడిపించి, ముఖ్యమంత్రితో సహా అన్ని శాఖలను నియంత్రించింది ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని, సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఐదేళ్లు మాట తప్పి, రోడ్డెక్కిన ఉపాధ్యాయులపై కేసులు పెట్టి అర్ధరాత్రి అరెస్టులు చేయించిన చరిత్ర వైసీపీదేనని విమర్శించారు. టీచర్ల గురించి మాట్లాడే అర్హత పేర్ని నానికి లేదన్నారు. చిలకలపూడి పోలీస్ స్టేషన్ పై దాడి చేసి, సీసీ కెమెరాలు, ఫర్నిచర్ ధ్వంసం చేసి, ఎస్ఐ చాణక్యపై దౌర్జన్యం చేసిన చరిత్ర పేర్ని నానిదే కాదా అని నిలదీశారు. ఇసుక ర్యాంపులను అనుచరులకు కట్టబెట్టి, ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రతి లారీపై రూ 50 వేల నుంచి రూ 70 వేల వరకు వసూలు చేస్తూ వందల కోట్లు దండుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. రంగనాయక స్వామి దేవాలయానికి చెందిన 10 ఎకరాల భూమి, నోబుల్ కాలేజ్ పక్కన 1500 గజాల పార్కు స్థలం, వినాయక్ నగర్‌లో 2000 గజాల పార్కు స్థలాలను లీజుల పేరుతో కబ్జా చేసిన అంశాలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఉచిత రేషన్ బియ్యాన్ని అనుచరుల ద్వారా అక్రమంగా తరలిస్తూ దోపిడీకి పాల్పడింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పేర్ని నాని మంత్రి అయిన తర్వాత హైదరాబాద్‌లో 11 మిఠాయి దుకాణాలు, ప్రకాశం జిల్లాలో గ్రానైట్ క్వారీలు, మహబూబ్‌నగర్‌లో 100 ఎకరాల భూమి, శ్రీకాకుళంలో ఐరన్ ఓర్ క్వారీలు ఎలా దక్కించుకున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డా. గంటా త్రిమూర్తులు డిమాండ్ చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ఆరోపణలు మానేసి, ముందుగా వైసీపీ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలపై సమాధానం చెప్పాలని పేర్ని నానికి డా గంటా త్రిమూర్తులు సూచించారు. ఈ సమావేశంలో బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్, టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

## బాలుర వసతి గృహాన్ని సందర్శించిన తహసీల్దార్ నాగార్జున

**నరసాపురం, జూలై 29( తెలుగు రాష్ట్రం ప్రతినిధి)**







నియోజకవర్గ పరిధిలోని స్టేషన్‌పేటలోని బాలుర వసతి గృహాన్ని తహసీల్దార్ ఈ నాగార్జున బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారికి అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ, మౌలిక సదుపాయాలను పరిశీలించారు.విద్యార్థులతో మమేకమైన వారి విద్యాభ్యాసం తో పాటు ఆరోగ్య పరిస్థితి వసతి గృహంలో ఎదురవుతున్న సమస్యల గురించి ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం తో పాటు పరిశుభ్రమైన వాతావరణం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం వంటశాలను పరిశీలించి ఆహార పదార్థాల నాణ్యతపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యాచక్రం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ధర్మతేజ

**కుందుర్పి జులై 29 తెలుగు రాష్ట్రం విలేఖరి .**



కుందుర్పి మండలం వడ్డీపాళ్యం గ్రామంలో జరగనున్న విద్యాచక్రం విద్యార్థులకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అందజేయనున్న సైకిళ్ల పంపిణీ ఏర్పాట్లను స్థానిక నాయకులతో కలసి పర్యవేక్షించి నాయకులు అనుసరించాల్సిన విషయాలను తెలియజేసిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ, టీడీపీ మండల అధ్యక్షులు ధనుంజయ మరియు టిడిపి నాయకులు.

## అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి వారి ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం.



**మచిలీపట్నం జూలై 29(తెలుగు రాష్ట్రం ప్రతినిధి)**

గురుపూజోత్సవం సందర్భంగా భుధవారం మచిలీపట్నం శ్రీ రామలింగేస్వామి వారి దేవస్థానం లో ఘనంగా నిర్వహించారు తొమ్మిది మంది గురువు ఈరోజు సన్మానించుకుంటు అందరి మహా భాగ్యంగా భావిస్తున్నామని ఈ కార్యక్రమంలో ముందుగా విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ గానాపాటి అలాగే ఆర్కాట్ చిన్నారావు చిన్నస్వామి అలాగే డాక్టర్ హనుమంతయ్య సీనియర్ వైద్యులు అలాగే కాకర్ల వీర వెంకటరావుగారు ప్రముఖ ఉపాధ్యాయులు అన్నంపట్ల బ్రహ్మానందశాస్త్రి ఆధ్యాత్మిక సేవ తత్పరులు మద్దూరి రామ్మోహన్ రావు పురాణ ప్రవశ్యక కర్త ఏలేశ్వరావు పూర్ణచంద్రరావు భరతనాట్య ప్రావీణ్యులు సింగరాజు కళ్యాణి ప్రముఖ సంగీత విధ్వాన్సురాలు బొడ్డు నాగరాజు ప్రముఖ రంగస్థలం కళాకారులు మా అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసారం తరుపున వీళ్ళకి పాద పూసే మహాభాగ్యాన్ని కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మోటమర్రి బాబా ప్రసాద్ అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెసిడెంట్ ఊస వెంకటేశ్వరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమంతరావు జిల్లా అధ్యక్షుడు కొండబాబు వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ దుర్గారావు గౌరవ సలహాదారులు దేసుబ్రహ్మణ్యం ట్రెజరర్ పోరా రామాంజనేయులు వైస్ ప్రెసిడెంట్ పిచ్చి బాబు అలాగే సహా రాష్ట్ర సహాయ కార్యదర్శి వేముల కృష్ణ వివిధ కమిటీ సభ్యులు అందరూ కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

## మొగల్తూరులో స్కీం వర్కర్లు భారీ ప్రదర్శన




**మొగల్తూరు జూలై 29, (తెలుగు రాష్ట్రం విలేఖరి):**

స్కీం వర్కర్ ల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈనెల 31 నిర్వహించే కలెక్టరేట్ ధర్నా విజయవంతం చేయాలని కోరుతూ మొగల్తూరులో స్కీం వర్కర్లతో కలిసి భారీ ప్రదర్శన చేశారు. అనంతరం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతంలో మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్కర్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, గత తొమ్మిది సంవత్సరాల నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేతనాల పెంచకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆయన విమర్శించారు. స్కీం వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన కోరారు.గ్యాడ్జెట్, పెన్షన్ లతో కూడిన వేతనాలు అందివ్వాలి అన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆశాలి పి బేబీ కుమారి , ఆర్ మార్త, పి బేబీ, కే విజయ, అంగన్వాడీలు జి పెద్దింట్లు, ఎస్ సారమ్మ ,ఏ సీతారత్నం, కే దుర్గ, ఈ పార్వతి, జి శ్వేత, నాయకులు అడ్డల ఏడుకొండలు, గన్నా బత్తుల వీరన్న, చల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపురం ప్రభుత్వ ఆసుపత్రిలో టిబి ముక్త అభియాన్ కార్యక్రమం,,

**పాయకరావుపేట, జులై 29 : తెలుగు రాష్ట్రం ప్రతినిధి,**




,మండలంలోని శ్రీరాంపురం ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం టిబి ముక్త భరత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలోని గ్రామాలకు చెందిన 112 మందికి ఊపిరితిత్తులకు ఉచితంగా ఎక్స్ రే తీసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అవసరమైన వారికి మందులు అందజేసారు. వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తులసి నవీన, ఇఒ, హెచ్ వి, హెచ్ఎస్ ఆరోగ్య సిబ్బంది, టిడిపి మండల ప్రెసిడెంట్ చింతలపు పద్దు, గ్రామ నాయకులు మల్లిబాబు, రమణ, జి అన్నవరం, ఎం నరసింహ మూర్తి, పంచాయతి సెక్రటరీ వై వి సత్యనారాయణ, టీబీ సూపర్ వైజర్ అభిలాష్, ఏఎన్ఎం లక్ష్మి, ఆశా కార్యకర్తలు కుమారి, నీలు, చిట్టి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

